www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 31 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 243 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన సీఎం, గవర్నర్ లు

- కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో కలిసి రాష్ట్ర

మిగతా2లో..



## నేడు ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణంకు భూమి పూజ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

- గోషామహల్ స్టేడియం లో 2 వేల పడుకల సామర్థ్యం గల హాస్పిటల్
- 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్పిటల్ నిర్మాణం
- 26 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ భవనాల నిర్మాణాలు


మిగతా2లో..



## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

- రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు): జాతిపిత, స్వాతంత్య్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించా రు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.



# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్
- నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం
- 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు



వాషింగ్టన్,జనవరి30( వెలుతురు): అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది.అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు

మిగతా2లో..

## విమాన ప్రమాదంపై ట్రంప్ దిగ్భ్రాంతి



- నివారించదగ్గ ప్రమాదమని వెల్లడి
- ఎటిసి సిబ్బంది తీరుపై అసహనం

# ఉపాధిపనుల్లో అపశృతి

- బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి
- ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



సిద్దిపేట,జనవరి30( వెలుతురు): ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన అక్కన్నపేట మండలంలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలోని గుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాళ్లు కూలి కందారపు సరోజన (50), తన కూతురు అన్నాజి

మిగతా2లో..

## బాసర లో మంత్రి సీతక్క పర్యటన

వెలుతురు ప్రతినిధి జనవరి 30

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రి సీతక్కకు తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయాన్ని పరిశీలించారు. అర్చకులు. అలయనికి పర్మినెంట్ ఈవో ను నియమించి మాస్టర్ ప్లాన్ ను త్వరగా పూర్తిచేయాలని కోరిన అర్చకులు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్నివిధాల అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.



## హైదరాబాద్ ను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం - కేటీఆర్

- బీఆర్ఎస్ కార్పొరేటర్ల ను అరెస్ట్ చేయడం దుర్మార్గం



మిగతా2లో..

# 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడుల

- పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సిఎంచంద్రబాబు

అమరావతి,జనవరి30( వెలుతురు): రాష్ట్రంలో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు మూడవ సమావేశం ముగిసింది. మూడు నెలల్లో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరుగనుంది. అల్లూరి జిల్లాలో 2300 మెగావాట్ల ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్ రూ.14,328 కోట్లతో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అన్నమయ్య జిల్లాలో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్న మేఘా ఇంజనీరింగ్ రూ.10,300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మేఘా సంస్థ ప్రతిపాదన



మిగతా2లో..

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

- హిమాచల్ సీఎంతో భట్టి విక్రమార్క భేటీ



మిగతా2లో..

## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు


- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



మిగతా2లో..

## ఆప్ పాలనలో మురికి కూపంగా యమున

- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ఎదురుదాడి



న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు): వచ్చే నెల 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకే ఆప్ అధినేత కేజ్రీవాల్ యమునా నదిలో భాజపా విషం కలిపిందని ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఈ మేరకు ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఆప్ పాలనలో యమునా నది కలుషితమైపోయిందని.. ఢిల్లీ ప్రజలతో మురికి నీటిని తాగిస్తోందని విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓడిపోతామని కేజ్రీవాల్ గ్రహించారని.. అందుకే చిల్లర

మిగతా2లో..

(మొదటి పేజీ తరువాయి..)

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన సీఎం, గవర్నర్ లు





ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్ వద్ద ఆ మహనీయుడికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సర్వమత ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,కొండా సురేఖ ,పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,షబ్బీర్ అలీ ,హర్కర వేణుగోపాల రావు ,ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ,డీజీపీ జితేందర్ తో పాటు పలువురు ప్రముఖులు మహాత్ముడికి ఘన నివాళులు అర్పించారు.

## నేడు ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణంకు భూమి పూజ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**
తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించగా, శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు.ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్‌గంజ్‌లో ఉండగా.కొత్త ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా.అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు.అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు వంటి సమస్త సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించనున్నారు.

# ఉపాధిపనుల్లో అపశృతి

మమత (35)లపై పడడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురికి పలు గాయాలయ్యాయి. రోజువారీ గానే ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద ఉన్న మట్టి కదిలి బండరాళ్లు మీద పడడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు పనిచేస్తున్న ఐదుగురు కూలీలకు గాయాలు కావడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వాసాల సతీష్, సీఐ కొంద్ర శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్రమంలో పని ప్రదేశాన్ని ప్రమాద పరిస్థితుల్లో ఉందో లేదో అని గమనించకుండా ఫీల్ అసిస్టెంట్ వెంకటస్వామి పని చేయించడాన్ని స్థానికులు ఆయన పనితీరును తప్పు పట్టారు. ఉన్నతాధికారులు కూడా జరుగుతున్న పనిని పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ ఘోర ప్రమాదానికి దారితీసిందని నాయకులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడినట్టు వెల్లడించారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించి తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘటనపై కలెక్టర్ మను చౌదరితో చరవాణిలో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## హైదరాబాద్ ను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**



జిహెచ్ఎంసి పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం! అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటేస్తారా? అంటూ కేటీఆర్ మండిపడ్డారు,గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా. మరోసారి అవే కాగితాలపైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు మా ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా?అని కేటీఆర్ ప్రశ్నించారు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజావసరాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జిహెచ్ఎంసి అసమర్థ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు, హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు,

# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)
సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాన్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది. సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

### విమాన ప్రమాదంపై ట్రంప్ దిగ్భ్రాంతి


వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఢీకొని ఆ రెండూ నదిలో కూలిపోయిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'విమానాశ్రయానికి వెళ్లే దారిలో విమానం సరైన దిశలో ఉంది. కానీ హెలికాప్టర్ చాలాసేపు నేరుగా విమానం వైపు వెళ్లింది. ఆకాశం నిర్మలంగా ఉంది. విమానం లైట్లన్నీ వెలుగుతున్నాయి. కానీ హెలికాప్టర్ కిందికో, మీదికో, పక్కకో ఎందుకు వెళ్లలేదు. విమానాన్ని చూశారా అని అడిగే బదులు ఏం చేయాలో కంట్రోల్ రూమ్‌లోని సిబ్బంది ఎందుకు చెప్పలేదు. ఇది పూర్తిగా నివారించదగ్గ ప్రమాదం. ఇలా జరగడం ఏమాత్రం సరిగా లేదు' అని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇవ్వగా.. సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. ఆ సమయంలో రెండింటిలో కలిపి 67 మంది ఉన్నారు. ఇప్పటివరకు నది నుంచి 18 మృతదేహాలను వెలికితీశారు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు):**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడుల

సమర్పించింది. అలాగే అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఏర్పాటుకు యాస్పరీ లిమిటెడ్‌కు ఆమోదం ముద్ర పడింది. రూ.972 కోట్లతో అనంతపురంలో అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వీటితో పాటు రూ.1163 కోట్ల పెట్టుబడితో సత్యసాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ లిమిటెడ్ ప్రాజెక్టుకు సమావేశంలో ఆమోదం లభించింది. 201 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎకోరిన్ సంస్థ ప్రతిపాదనను ఎస్ఐపీబీ ఆమోదించింది. కర్నూలు జిల్లాలో రూ.4435 కోట్లతో ఆయానా రెన్యుబుల్ పవర్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది. యాంపిన్ సంస్థ రూ.3142 కోట్లతో ఏర్పాటు చేయనున్న 350 మెగావాట్ల పవన సౌర విద్యుత్ ఎ÷–లాంట్‌కు ఓకే చెప్పారు. రూ.3456 కోట్లతో 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్ఏఈఎల్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర పడింది. రూ.2 వేల కోట్లతో అనంతపురంలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు టాటాపవర్‌కు పచ్చజెండా ఊపారు. కాకినాడలో ఫెర్టిలైజర్ ఎ÷–లాంట్ విస్తరణకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అనుమతి లభించింది. రూ.1535 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అలెప్‌కు రూ.305 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు అనుమతి లభించింది. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం పడింది. పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సీఎం సూచించారు. దావోస్‌లో ఆసక్తి చూపిన డీపీ వరల్డ్, ఏపీ ముల్లర్ మార్స్క్ వంటి



సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలని తెలిపారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సీఎం సూచనలు చేశారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆప్ పాలనలో మురికి కూపంగా యమున

రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఢిల్లీలో ఆప్ పాలనను తరిమికొట్టేందుకు ఫిబ్రవరి 5 అనేది ఒక అవకాశమని పేర్కొన్న ఆయన.. ఆ రోజు భాజపాకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. భాజపా అధికారంలోకి వస్తే ఢిల్లీని నంబర్ వన్ రాజధానిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మరోవైపు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేసే ఏకైక పార్టీ భాజపా మాత్రమేనన్నారు. ఢిల్లీలో ఈసారి భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

**న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు):**
రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూపై 104 కేసులు

- గెజిట్ విడుదల చేసిన కేంద్రప్రభుత్వం

**న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు):**
ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై భారత్‌లో 104 కేసులు నమోదయ్యాయి. 'పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాల్లో ఎస్ఎఫ్‌జెపై 96 కేసులు ఉన్నాయి. మిగతా ఎనిమిది కేసుల్ని జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోందని కేంద్ర ప్రభుత్వం తన గెటిజ్‌లో పేర్కొంది. ఎస్ఎఫ్‌జెపై ఉన్న ఐదేళ్లపాటు నిషేధాన్ని పొడిగించినట్లు ఢిల్లీ హైకోర్టుకు చెందిన ట్రైబ్యునల్ ధ్రువీకరించింది. ఈ విషయాన్ని కేంద్రం పేర్కొంది. ప్రభుత్వంలో అగ్రస్థానాల్లో ఉన్న వ్యక్తులను ఉద్దేశించి ఆ గ్రూప్ చేసిన బెదిరింపులు, ఇతర విధ్వంసకర కార్యకలాపాలను ప్రస్తావించింది (ఉబీసూజీబిలిజీనిబి ÷ూతినిణర ఖజీనినిబీ). ఇదిలాఉంటే.. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం సందర్భంగా ప్రముఖులతో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పన్నూ ప్రత్యక్షమవడం ఆందోళనలకు కారణమైంది. ఈ పరిణామంపై స్పందించిన భారత్.. తమ దేశ భద్రతకు సంబంధించిన అంశాలను అమెరికా వద్ద లేవనెత్తుతూనే ఉంటామని స్పష్టం చేసింది. 'భారత వ్యతిరేక కార్యకలాపాలు ఎప్పుడు జరిగినా అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. మా దేశ భద్రతపై ప్రభావం చూపే, భారత్ వ్యతిరేక ఎజెండాలపై ఆందోళనలను అక్కడి ప్రభుత్వం వద్ద లేవనెత్తడాన్ని కొనసాగిస్తాం' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రమాణం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆహ్వానం లేకున్నా పన్నూ హాజరయ్యాడని పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ట్రంప్ వేదిక పైకి వచ్చిన సమయంలో 'యూఎస్ఏ, యూఎస్ఏ' అని అక్కడున్నవారంతా నినాదాలు చేస్తుంటే.. పన్నూ మాత్రం ఖలిస్థానీకి మద్దతుగా చిన్నగా నినాదాలు చేసినట్లు సమాచారం. ఇక, ఈ ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్‌జెపై కేంద్రం తీసుకుంటున్న చర్యల ప్రస్తావన వచ్చింది.

# గోవర్ధనగిరిలో ఇద్దరు కూలీల దుర్మరణం పట్ల మంత్రి సురేఖ విచారం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని గోవర్ధనగిరిలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు తమ పనుల్లో నిమగ్నమై వుండగా ప్రమాదవశాత్తు మరణించడంతో పాటు పలువురు గాయపడం పై మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన పై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో ఫోన్లో మాట్లాడి, దుర్ఘటనకు దారితీసిన పరిస్థితుల పై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద నిబంధనల ప్రకారం కూలీలకు అందించాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారాల పై కలెక్టర్ తో మంత్రి సురేఖ చర్చించారు. మృతులతో పాటు క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం, ఇతర వెసులబాట్లు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షతగాత్రుల కోరిక మేరకు వారికి ఇష్టమున్న చోటే వైద్య సౌకర్యం పొందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తీవ్రంగా గాయపడి వరంగల్ జిల్లా ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని మంత్రి సురేఖ ఆరా తీశారు. ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ కిశోర్ తో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందుతున్న వైద్యం పై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కుదుటపడేదాకా చికిత్సను కొనసాగించాలని ఆదేశించారు. స్వరూపకు చికిత్స కొనసాగినన్ని రోజులు ఆమె భర్తకు ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మృతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందన్నారు,


# జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి కి ఆహ్వానం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**

జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి దేవస్థానంలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆలయ ఈవో పురేంద్ర కుమార్, అర్చకులు మంత్రి గారిని సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ అర్చకులు మంత్రి గారికి వేదాశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను, ఆహ్వానపత్రికను అందించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, సహస్ర కలశాభిషేకం, జోగులాంబ బాలబ్రహ్మేశ్వర్ స్వామి కళ్యాణోత్సవం, మహాశివరాత్రిని పురస్కరించుకుని కళ్యాణోత్సవం, రథోత్సవం, అశ్వవాహన సేవ, అవభృదోత్సవాలను నిర్వహించనున్నట్లు ఈవో పురేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. వరుస ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ ఈవోను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటు రాకూడదని మంత్రి ఆదేశించారు. దేదీప్యమానంగా బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి, ఆలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# మంత్రి వెంకట్ రెడ్డి ని కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఖమ్మం జిల్లా లో రోడ్ల నిర్మాణాలు అధిక సంఖ్యలో చేపట్టాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు, అలాగే రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం రోడ్ల విస్తరణ, నిర్మాణాలకు నిధులు కేటాయించినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వెంకట్ రెడ్డి సూచించారు,

# జిహెచ్ఎంసిలో కాంగ్రెస జెండా ఎగురేస్తాం

- **పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,జనవరి30( వెలుతురు):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్ధిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.

# ఫిబ్రవరి 6 మరియు 7న ఛలో ఢిల్లీ

- **ఓబీసీ జాతీయ సెమినార్లు - జనగణనలో కులగణన**
- **బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.**
- **బిసి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 30:**

బిసి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ జాతీయ సెమినార్లు జరపాలని ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో డిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సుగుణవతి, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సెమినార్ లో వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

అన్ని రాజకీయ పార్టీలు బిసి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యాయం చేస్తున్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటివల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హెూదా ఇచ్చారు. కేంద్రంలో బిసి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బిసి లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి

మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లోని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బిసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదు.





**ఈ సమావేశంలో క్రింది తీర్మానాలను ఆమోదించింది.**

1. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి.
2. బిసి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి.
3. త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలి.
4. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.
5. బిసి ల విద్య – ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి.
6. బిసి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి.
7. కేంద్రం లో బిసి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి.
8. హైకోర్టు – సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్ సి/ఎస్ టి /బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి.
9. ప్రైవేటు రంగం లో ఎస్ సి/ఎస్ టి /బిసి లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి..
10. 2 లక్షల కోట్లతో బిసి సబ్ – ప్లాన్ ఏర్పాటు చేయాలి
11. రాష్ట్రంలో బిసి కార్పోరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన 5 లక్షల 77 వేల మందికి వెంటనే రుణాలు మంజూరు చేయాలి.
12. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన 119 బిసి రెసిడెన్షియల్ పాటశాలలు వెంటనే మంజూరు చేయాలి.
13. ఇంజినీరింగ్ /మెడిసిన్ / ఫార్మసి / ఎంబీఏ, పీజీ / డిగ్రీ కోర్సులు చదివే బిసి/ఈబీసీ– విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలి.

## నియామక పత్రం :

బి.సి సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి గా చెరుకుల సుగుణవతిని నియమించడం జరిగింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీద గా నియామక పత్రం అందచేయడం జరిగింది.దఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి సుగుణ ఆధ్వర్యంలో నీల వెంకటేశ్, వేముల రామకృష్ణ, పి. సుధాకర్, రఘుపతి, అనంతయ్య, జయంత, రాజేందర్, జోషి రాఘవ, ఈశ్వరప్ప, మనకంత, రాజు, రవి. శివమ్మ, శివ, వెణు తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ కుష్ఠ రోగ అవగాహన కార్యక్రమం - 2025

- **ఇకపై, కుష్ఠ రోగ బాధితులెవరు వెనుకబడరాదు**
- **అవగాహన పెంచుదాం, అపోహలను తొలగించుదాం"**
- **టి. రఘునాథస్వామి**
- **మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి**






**ఉప్పల్, వెలుతురు జనవరి 30:**

మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథస్వామి గారి ఆధ్వర్యంలో, డా. శ్రీదేవి, జిల్లా ప్రోగ్రాం అధికారి (ఎయిడ్స్ & కుష్ఠం, NVBD-CP) సమక్షంలో స్పర్శ కుష్ఠ రోగ అవగాహన కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప్పల్ లో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమం “(Together, let us raise awareness, dispel misconceptions, and ensure that no one affected by leprosy is left behind) “ఇకపై, కుష్ఠ రోగ బాధితులెవరు వెనుకబడరాదు – అవగాహన పెంచుదాం, అపోహలను తొలగించుదాం” అనే థీమ్‌తో జనవరి 30, 2025 నుండి ఫిబ్రవరి 13, 2025 వరకు రెండు వారాలపాటు కొనసాగనుంది

అని తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో దమహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి , రెండు నిమిషాల మౌనం పాటించారు. సభను ఉద్దేశించి డా. టి. రఘునాథస్వామి మాట్లాడుతూ, ఈ రెండు వారాల ప్రచారం ద్వారా ప్రజలకు కుష్ఠ రోగం గురించి అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపుతో చికిత్స అందించడం ద్వారా ప్రతికూల పరిణామాలను నివారించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుష్ఠ రోగానికి సంబంధించి ఉన్న అపోహలను తొలగించేందుకు సమాజంలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటా ప్రచారంలో చురుకుగా పాల్గొని ప్రజలకు కుష్ఠ రోగ లక్షణాల గురించి వివరించాలని సూచించారు. ఇందులో భాగంగా తెల్ల మచ్చల గుర్తింపుపై ప్రత్యేక నిఘా పెట్టే కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. అన్ని మండల స్థాయిల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లాను కుష్ఠ రోగ విముక్త జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆయన కోరారు.

కుష్ఠ రోగాన్ని తొందరగా గుర్తించడం, చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. గ్రేడ్–2 దివ్యాంగత కలగకుండా ముందుగానే కేసులను గుర్తించి తగిన చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కుష్ఠ రోగ నిర్మూలన కోసం అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ విషయాన్ని ప్రతి వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

కార్యక్రమం చివరలో డా. టి. రఘునాథస్వామి నియమితంగా చికిత్స తీసుకుంటున్న ఒక రోగిని సన్మానించి, కుష్ఠ రోగంపై అపోహలను తొలగించే ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న అందరితో చేయించారు. ఈకార్యక్రమంలో






డా. సత్యవతి, డిప్యూటీ DM&HO, మల్కాజ్‌గిరి డివిజన్
డా. శోభారాణి, డిప్యూటీ DM&HO, మల్కాజ్‌గిరి డివిజన్
డా. సరస్వతి, జిల్లా టీకాకరణ అధికారి
డా. గీత, ప్రోగ్రాం అధికారి, NUHM
డా. పద్మావతి, ప్రోగ్రాం అధికారి, టీడీ మినీ హబ్‌లు
డా. మల్లిశ్వరి, ప్రోగ్రాం అధికారి, NCD
డా. మైకేల్, ఎండోక్రినాలజిస్ట్, LEPRA సొసైటీ NGO
డా. వెంకట్ నరేశ్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి, NVBDCP
డా. శౌషీల్య, మెడికల్ ఆఫీసర్, PHC ఉప్పల్
సింహ రాజు, DPMO బోగే ప్రకాష్, హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు , ఆశాలు , తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

# పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మోహరింపు

- **దిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి**

**న్యూఢిల్లీ,జనవరి30( వెలుతురు):**

దేశ రాజధాని దిల్లీలోని పంజాబ్ (ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు దిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ‘ ముఖ్యమంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పులను, ఆ నేతలను మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు‘ అని ఆతిశీ ఆరోపించారు. పోలీసుల మోహరింపులపై స్పందించిన ఆప్ నేతలు.. భాజపాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఆరోపణలపై దిల్లీ పోలీసులు స్పందించారు. తాము సీఎం నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదన్నారు. సి–విజిల్ పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని పోలీసు బృందం పంజాబ్ సీఎం నివాసానికి రావాల్సి వచ్చిందని పోలీసు ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. అయితే.. అక్కడున్న భద్రతా సిబ్బంది పోలీసుల బృందాన్ని దర్యాప్తు చేసేందుకు అనుమతించలేదని తెలిపారు.


# సంపాదకీయం..

## విషాదంలోనూ రాజకీయాలేనా ..?

సనాతనధర్మం...కుంభమేళ పర్వంలో స్పష్టంగా గోచరిస్తోంది. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా కోసం యూపి ప్రభుత్వం గత రెండేళ్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. దీంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా సిఎం యోగి ఆదిత్యనాథ్ జాగ్రత్తలు తీసుకున్నారు. కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరించే స్థలం కాబట్టి పలు జాగ్రత్తలు అవసర మయ్యాయి. కానీమౌని అమవాస్యవేళ పుణ్యస్నానమాచరించడం అద్భుతం..అంటూ భక్తకోటి ప్రయాగ్ రాజ్‌కు క్యూకట్టింది. ఇప్పటికే అక్కడ ఇసుకేస్తే రాలనంత జనం. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్. బుధవారం మౌని అమవాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులు వస్తారని అంచనా వేసి మరీ ఏర్పాట్లు చేశారు. కానీ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా..ప్రజలు మాత్రం క్మశిక్షణ అలవర్చుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారు జామున పరిస్థితి తొక్కిసలాటకు దారితీసింది. జరగరాని అపచారం జరిగింది. ప్రశాంతంగా సాగుతున్న కుంభమేళా మహావిషాదం నింపింది. కనీసం 30 మంది మరణించారని, మరో 50 మంది క్షతగాత్రులు అయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటన విషాదకరం. వారి కుటుంబాల కు తీరని లోటు. అలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ సహా సమాజ్‌వాదీ పార్టీ రాజకీయాలు చేయడం దారుణం. కుంభమేళాలో విఐపి సంస్కృతి వల్లనే ప్రమాదం జరిగిందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యమంటూ గగ్గోలు పెట్టారు. కుంభమేళాలోమునిగినా మోడీ, అమిత్ షాలు నరకానికి పోతారని ఖర్గే శాపనార్థాలు పెట్టారు. యోగి రాజీనామా చేయాలని యూపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఏర్పాట్లు సక్రమంగా లేవని నిందించారు. ఇలా ఎంతగా రాజకీయం చేయాలో అంతా చేశారు. నిజంగానే ఇక్కడ కించిత్ కూడా లోపం లేదు. ఏర్పాట్లలో పొరపాట్లు లేవు. ప్రజల తొందరపాటు కారణంగా, గందరగోళం కారణంగా దుర్ఘటన జరిగింది. ఆ తరవాత అంతా సద్దు మణిగింది. దాదాపు మూడున్నర కోట్ల మంది ఒక్కరోజే పుణ్యస్నానాలు చేసినట్లుగా చెబుతున్నారు. ఇంత పెద్ద మహాజాతరలో జరిగిన ఘటనను కూడా రాజకీయం చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. యూపి సిఎం రాజీనామా చేయాలనడం అజ్ఞానం తప్ప మరోటి కాదు. జాతరలు, కుంభమేళాలు, సముద్ర స్నానాల సమయంలో సంయమనంతో సాగాల్సి ఉన్నా అలా జరగలేదు. కోట్లాది మంది వస్తారని తెలిసీ..ప్రజలు ఉరుకులు పరుగులు తీయడంతో జరగరాని దుర్ఘటన జరిగింది. ప్రయాగరాజ్ మౌని అమవాస్య వేళ జనమహాసంద్రంగా మారింది. నిజానికి మంగళవారం మధ్యాహ్నానికే 2.39కోట్లమంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు సమాచరం వచ్చింది.. మామూలుగా రోజుకు కోటిమంది వస్తేనే త్రివేణి సంగమ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటిది ఒక్కరోజే 2కోట్ల 39లక్షలమంది రావడంతో..ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే అన్నిదారులు కిటకిటలాడాయి. ఇంత భారీగా భక్తులు క్యూకట్టడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇక భక్తులు రైల్వేస్టేషన్, బస్టాండ్,.. ఇలా పలుమార్గాల్లోనుంచి త్రివేణి సంగమం చేరుకోవాలంటే 10నుంచి 12కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ఎంతగా జనం వచ్చారో అర్థం చేసుకోవచ్చు. జనవరి 13న ప్రారంభమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్..మొదటి రోజునుంచే బారీ భక్తజనం పోటెత్తింది. తొలిరోజే పౌష్ పూర్ణిమ కావడంతో మొత్తం 1 కోటి 65 లక్షల మంది స్నానాలు చేసినట్లు లెక్కలు వచ్చాయి. అలా ఇప్పటివరకు దాదాపు 17కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు లెక్కలు చెబుతున్నాయి. డిజిటల్ కెమెరాల ద్వారా కౌంటింగ్ కొంచెం తేలికైంది. యూపీ ప్రభుత్వం ఈ ఏడాది నగరవ్యాప్తంగా 2700 కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 1800 కెమెరాలను జాతర ప్రాంతంలో ఏర్పాటు చేశారు. 1100 పర్మినెంట్ కెమెరాలు కాగా, మిగిలిన700 తాత్కాలిక కెమెరాలు. 270 కంటే ఎక్కువ కెమెరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇన్‌స్టాల్ చేశారు. లెక్కింపు ప్రక్రియ ఎలా ఉంటుందంటే..ఓవ్యక్తి కమెరా సర్కిల్‌లోకి రాగానే ఆటోమేటిక్‌గా కౌంట్ చేయబడతాడు. ఏఐ కెమెరాలు ప్రతి నిమిషానికి డేటా అప్‌డేట్ చేస్తూ ఉంటాయి. మొత్తం మూడు విధాలుగా ఈలెక్కింపు ప్రక్రియ ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ చేరుకునేందుకు 7ప్రధాన మార్గాలు ఉన్నాయి. అక్కడి నుంచి త్రివేణి సంగమానికి చేరుకునేందుకు మొత్తం 12 మార్గాలను ఏర్పాటు చేశారు. ఈసారి క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ÷ూక్షఖ యాప్‌ను యూపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డ్యూటీ చార్ట్‌లు, రూట్ ప్లానింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పాంటూన్ బ్రిడ్జ్ ఏర్పాట్లతో పాటు క్రౌడ్ కంట్రోల్ ప్లాన్‌లు వంటివన్నీ ఉన్నాయి. బుధవారం మౌని అమవాస్య కావడంతో దాదాపు 8 నుంచి 10కోట్ల మంది భక్తజనం వస్తారని అంచనా. అందుకు తగ్గట్టుగానే భారీ బందోబస్తు, వసతి సౌతర్యాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిరంతరంగా అందుబాటులో ఉండేలా భద్రతా బలగాలను మోహరించి..ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత ఏర్పాట్లును పకడ్బందీగా చేసింది. మౌని అమవాస్యలో స్నానమాచరిస్తే పాపాలన్నీ హరిస్తాయని భక్తుల నమ్మకం. అందుకే అఘోరాలు, సామాన్యులు, నాగ సాధువులు, ఇతర సాధువులు ప్రయాగ్‌రాజ్ వెళ్లి స్నానమాచ రిస్తారు. ఈ శుభ ముహూర్తంలో పుణ్యస్నానం ఆచరించాలని చాలా మంది ఆసక్తిగా ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఈ పవిత్రమైన రోజున గంగా స్నానం చేస్తే ఎంతో పుణ్యం దక్కుతుందని భక్తుల నమ్మకం. మౌని అమావాస్య రోజు మౌన వ్రతం పాటించే సంప్రదాయం ఉంది. సాధకులు ఈ రోజున మౌనంగా ఉపవాసం పాటిస్తారు. ఇది ప్రధానంగా స్వీయ నియంత్రణతో పాటు మానసిక ప్రశాంతత కోసం చేస్తారు. ఈ ఉపవాసాన్ని రుషులు, సాధువులు కూడా ఆచరిస్తారు. ఎందుకంటే మౌనంగా ఉండటం వల్ల మనస్సును నియంత్రించడంతో పాటు ధ్యానంలో ఏకాగ్రత వస్తుంది. మౌని అమావాస్య ఉపవాసం కేవలం మతపరమైన ఆచారం మాత్రమే కాదు, స్వీయ నియంత్రణ, ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక శాంతిని పొందే అవకాశాన్ని కూడా అందిస్తుంది. అంతటి ప్రాముఖ్యం ఉంది కాబట్టే భక్తులు మౌని అమవాస్యలో త్రివేణిసంగమంలో స్నానమాచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు కోట్లాదిగా తరలివచ్చారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట మహా విషాదాన్ని నింపింది.

# జడలు విప్పలుతున్న అంతుచిక్కని వ్యాధి

- వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య
- ఆస్పత్రలకు క్యూ కడుతున్న జనాలు




**పుణె,జనవరి30 ( వెలుతురు):**
పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గురై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉః÷ూ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్–బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణేకు చెందిన రోగి సోలాపూర్‌లో సింద్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సింద్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది. ఇది వ్యాధికారక జీవిని యాక్టివ్ చేయడం వల్ల పక్షవాతం, తిమ్మిరి, బలహీనతకు దారితీస్తుంది. ఇది రోగి ఒంట్లో రోజులు, సంవత్సరాలు కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కారణమవుతుంది. ప్రస్తుతం పూణేలో క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి తీవ్రంగా ఉంది. జా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ స్టేట్స్ ప్రకారం.. క్యాంపిలోబాక్టర్ సోకిన ప్రతి వెయ్యి మంది రోగులలో ఒకరికి సింద్రోమ్ అభివృద్ధి అవుతుందని, అయితే నోరోవైరస్ విషయంలో ఈ మార్పు కాస్త అరుదుగా ఉంటుందని పేర్కొంది. అయితే క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల మూలాలు మాత్రం ఇంకా కనుగొనలేదని, ఆరోగ్య బృందాలు ప్రతిరోజూ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నాయని అధికారులు తెలిపారు. పూణేలో జనవరి 9న మొదటి కేసు నమోదైంది. ఆదివారం నాటికి 88 మంది రోగులు పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 15 మంది పక్కనే ఉన్న పింప్రి చించ్‌వాడ్‌లో, ఏడుగురు సమీప గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించి నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. పట్టణ నివాసాలు, గ్రామాలు, వ్యవసాయ భూమి, పౌల్ట్రీ ఫామ్‌లు ఉన్న ప్రాంతాల్లో అధిక కేసులు నమోదవుతున్నాయి. ఒక్క సింహగడ్ రోడ్‌లోని జీబీఎస్ రోగులలో అరవై శాతం మంది డయేరియాతో బాధపడుతున్నారని రాష్ట్ర ఆరోగ్య తెలిపింది. కలుషితమైన నీరు, బహుశా పౌల్ట్రీ ఫామ్‌లు మానవ నివాసాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ అంటువ్యాధులు వ్యాపిస్తున్నట్లు ఓ అధికారి అభిప్రాయపడ్డారు. క్యాంపిలోబాక్టర్ జెజుని సోకిన ప్రతి లక్ష మంది రోగులలో 0.3 మంది ఉః÷ూను అభివృద్ధి చెందుతుందని, పూణేలో ఇన్ఫెక్షన్లు లక్ష కంటే ఎక్కువ ఉండవచ్చని అధాకారులు భావిస్తున్నారు. ఎందుకంటే పూణెలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో డయేరియాలో బాధపడుతున్న రోగులు ఇబ్బడిముబ్బడి గా ఉన్నారు. ప్రభావిత ప్రాంతంలోని 64,238 మందిని డోర్–టు డోర్ సర్వే చేయగా జనవరి 25 వరకు 124 అతిసార కేసులు గుర్తించారు. నగరం మొత్తంలో మరిన్ని కేసులు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉః÷ూ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.

# ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

- ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
- బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల



**వాషింగ్టన్,జనవరి30( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10–15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చ్ సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంఎ÷–లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.

# నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

**న్యూ ఢిల్లీ , జనవరి30( వెలుతురు):**
ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి.

ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇష్టపికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్–మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి.

నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

## నేటి ప్రపంచానికి గాంధేయమార్గం

# స్ఫూర్తిదాయకం, మహాత్ముని ఆశయసాధనకు కృషి చేద్దాం

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**

**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:**




గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహాత్ముడి జీవితం ప్రతిఒక్కరికి మార్గదర్శకమని, జాతిపిత మహాత్మాగాంధీ స్మరణీయుడు, పూజ్యనీయుడు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. తరతరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలన నుంచి బానిసత్వం సంకెళ్లు తెంపి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహానుభావుడు అని, భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మించి అయన అయన ఆశయసాధనకు కృషి చేద్దామని అన్నారు. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సమస్యలపై నిలదీస్తే అక్రమ అరెస్టులా..

- **కార్పొరేటర్ మాధవరం రోజా దేవి**



**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:**

అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిలదీస్తే అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి అన్నారు. గురువారం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి, సమస్యలపై మేయర్ గద్వాల విజయలక్ష్మి ను నిలదీస్తే మేయర్ సమాధానం చెప్పకుండా సస్పెండ్ చేసి బిఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్టు చేయించి రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ మేయర్ బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎన్నికై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరి నేడు తమను సస్పెండ్ చేయడం ఆమెకు తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత మేయర్ గా పార్టీ మారి ఈ 14 నెలల కాలంలో జిహెచ్ఎంసి అభివృద్ధిపై ఎన్ని రూపాయలు మంజూరు చేశారని ప్రశ్నించారు. గత 14 నెలల కాలంలో వీధిలైట్లు రాకపోవడం ,శానిటేషన్ సరిగా చేయకపోవడం, కొత్తగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడ ఇలాంటి దారుణ పరిస్థితిలు జిహెచ్ఎంసి ఏర్పడినప్పుడు నుండి ఎప్పుడు లేవని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిహెచ్ఎంసి, శానిటేషన్ విషయంలో ఎన్నో అవార్డులు వచ్చాయని, నాళాలు, వంతెనలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇప్పటికైనా సమస్యలపై చర్చించి బడ్జెట్ మీటింగ్ పెట్టాలని అడిగినందుకు సస్పెండ్ చేసి అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మేయర్



**మేడిపల్లి, వెలుతురు:–**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో గల భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ పర్యవేక్షించారు. ఈ మేరకు శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.. అనంతరం కాలనీ అధ్యక్షుడు జి. వెంకటేష్ చారి, ప్రధాన కార్యదర్శి గొడుగు నరేందర్ లు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి సహకరించిన మాజీ మేయర్ అమర్ సింగ్, మరియూ బండి శ్రీనివాస్ గౌడ్ లకు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, హనుమంతరావు, బేతి నర్సింహారెడ్డి, రాంబాబు, దామోదర్ రెడ్డి, రాజ్‌కుమార్, లింగం, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలను సాధించాలి

- **పాపిరెడ్డి నగర్ అధ్యక్ష అభ్యర్థి చంద్రారెడ్డి..**

**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:**



అహింస మార్గంలో భారత దేశానికి స్వతంత్ర తీసుకువచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మహాత్ముని వర్ధంతిని పురస్కరించుకొని బస్తీలోని చంద్రారెడ్డి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మహాత్ముని చిత్రపటానికి చంద్రారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏప్రిల్ 7న జరిగే ఎన్నికల్లో శాంతికి చిహ్నమైన ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి మరోమారు అధ్యక్షుడిగా గెలిపించాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భగవంత రెడ్డి, ధర్మారావు , కెవి రాజు, కె.వెంకటేష్, అడెపు ప్రభాకర్, వనం ఆంజనేయులు, తాటి కిరణ్, కనక రెడ్డి, శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి , రంగారెడ్డి, భాస్కర్ గుప్త, శేఖర్ రెడ్డి, వీరేశం, తిరుపతి రెడ్డి, కిరణ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారం ప్రారంభం నేడు..

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు 07 న జరగనున్న సందర్భంగా నేడు ఉదయం 8 గంటలకు జరిగే ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు బస్తీకి చెందిన ఇంటి యజమానులు అందరూ హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# కిషన్ రెడ్డి... కేంద్రమంత్రిగా తెలంగాణకు ఏం చేశారు?...

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:**




కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. బాధ్యత రహితంగా మాట్లాడుతున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లు దావోస్ పర్యటనను, కంపెనీలను నెగటివ్ ప్రచారం చేస్తున్న నేపథ్యంలో హామీలు అమలు చేస్తలేరని బిఆర్ఎస్ నాయకులు చేస్తూన్న ధర్నాల పై గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిషన్ రెడ్డి.. ఐదేళ్లు కేంద్ర మంత్రి గా ఉండి.. రాష్ట్రనికి ఏమైనా ఉపయోగం ఉందా..? మీరు అధ్యక్షులు గా ఉన్నప్పుడు పార్టీ బలోపేతం అయిందా..? బండి సంజయ్ పుణ్యమా అని పార్టీ పైకి వచ్చిందన్నారు. మూసి ప్రాంతంలో ఉంటూ వాళ్ళు ఓట్లేస్తే గెలిచి మూసి వాసన నుండి ప్రజలను బయట వేయలేకపోయారు అని, దేశం ఇంత ఆర్థిక ప్రగతి సాధించింది అంటే రాజీవ్ గాంధీ ఆలోచనతోనే 60 సంత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం విధానం వలనే మోదీ ఇప్పుడు ప్రశాంతంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. దేశంలో లెఫ్టిస్ట్, హిందుత్వం అన్నీ ఉండాలని గద్దర్ గురించి బండి సంజయ్ అవాక్కులు, చేవాక్కులు మాట్లాడుతున్నారని, అంబేద్కర్, గద్దర్, గాంధీ అందరిని అవమానించేలా మాట్లాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ పాలన కొనసాగుతుంది అంబేద్కర్ నియమాలు పాటిస్తుంది బీజేపీ అని అంటున్నారు. కేంద్ర బీజేపీ పాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని సత్యం శ్రీరంగం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి మతతత్వ పార్టీ అని కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. నరేంద్ర మోడీ, అమిత్ షా లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్యాలస్ లో కూర్చుని కమాండ్ కంట్రోల్ లో మీటింగ్స్ పెడుతున్నారని హరీష్ రావు మాట్లాడడం పై మీ హయాంలో ప్రగతి భవన్ లో ఒక్కరు కూడా లోపలికి వెళ్లే అవకాశం లేదు, ప్రస్తుతం ఎవ్వరైనా ఎప్పుడైనా వెళ్లొచ్చు సీఎం అప్పుడు అదే ఇల్లు ఇప్పుడు అదే ఇల్లు మీలా గడీల పాలన మాది కాదు అని అన్నారు. మీలాగా వందల ఎకరాల భూములు అమ్మలేదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ పాలన సాగిస్తునాం అని అన్నారు. మీరు చేసిన ధర్నాలు చూసి ప్రజలు ఉమ్ముతున్నారు. మొగుణ్ణి కొట్టినమ్మ మొటకాలికి ఎక్కినట్లు ఉంది బిఆర్ఎస్ ధర్నాలు అని అన్నారు. చెప్పిన మాట కంటే ఎక్కువ చేస్తున్నం మీలాగా గడిలో కూర్చొని నిర్ణయాలు తీసుకోవట్లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద, బడుగు బలహీన వర్గాలన్నింటికీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. బిజెపి – బీఆర్ఎస్ ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి బీఆర్ఎస్–బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు.

# బ్రతుకు దెరువుకు వచ్చిన వాళ్లు రాజకీయం చేయొద్దా: జెన్న రాజు

**మేడిపల్లి, వెలుతురు:–**



నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తున్నారని, తనతో పాటు తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు ఆవేదన వ్యక్తం చేశారు.. గురువారం దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన తండ్రీ రిక్ష కార్మికుడిగాను, తల్లి పలు ఇండ్లలో పని చేస్తూ తమ కుటుంబాన్ని పోశించారని పేర్కొన్నారు.. చదువు పూర్తి కాగానే ప్రైయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ స్థాయికి వచ్చానని అన్నారు.. తనకున్న సొంత మేధా శక్తితో చిన్నపాటి వ్యాపారం చేసుకుంటున్నానని తెలిపారు.. ప్రజా సేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే 2020 సంవత్సరం లో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని, అయినా పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశానని వివరించారు.. అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు ఆయన.. తాను ఉన్నా లేకున్నా తమ కాలనీలో జరిగే ప్రతీ అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతుకు దేరువు వచ్చిన వాడివంటూ తనను కించ పరుస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.. అనేక సార్లు తమ ఇండ్లపై దాడులు చేస్తున్నారని తెలిపారు.. బ్రతుకు దెరువుకు పట్నం వచ్చిన వాళ్లు రాజకీయం చేయవద్దా అని ప్రశ్నించారు.. తనతో పాటు తన వెంట ఉండే యువసేన మిత్రులపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందుకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాబోయే ఎన్నికల్లో తనకు భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తు న్నార న్నారు. ఎక్కడ ఏ గొడవ జరిగినా కొంత మంది కావాలనే మీడియా ముందు తన పేరును ప్రస్తావిస్తున్నారని, తనకు ఏ గొడవలతో సంబంధం లేదని.. స్థానికంగా జరిగే ప్రతీ గొడవకు బోడుప్పల్ లోని కొంతమంది పెద్ద మనుషులేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు రాజు.. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ల కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ మరియూ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకు నీరెత్తినట్టు అధికార యంత్రాంగం



- **రోడ్డుపై ఏరులై పారుతున్న మంజీరా వాటర్**
- **గత వారం రోజులుగా ఇదే తీరు**
- **వాహనదారులకు ఇబ్బందులు**
- **చోద్యం చూస్తున్న అధికారులు**

మేడిపల్లి, వెలుతురు:– బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్నపూర్ణ కాలనీ మెయిన్ రోడ్ లో గత వారం రోజులుగా మంజీరా వాటర్ పైపులైన్ లీకేజీ అయ్యి వాటర్ రోడ్డుపై ఏరులై పారుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.. రోజు వందలాది వాహనాలు వెళ్లే ప్రధాన రహదారిలో వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్నప్పటికీ వాటర్ మెన్ లు కానీ, అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. వాటర్ రోడ్డుపై పారడం వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అయినా అధికారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని గరం అవుతున్నారు.. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వాటర్ లీకేజీ కాకుండా చూడాలని కోరుకుంటున్నారు..



# హయత్ నగర్ కోర్టు డైరీ,క్యాలెండర్ ను ఆవిష్కరించిన లా సెక్రటరీ



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 30:** హయత్ నగర్ కోర్టు ఏర్పడిన 20 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా హయత్ నగర్ కోర్టు కు డైరీ మరియు క్యాలెండర్ ను హయత్ నగర్ కోర్టు అధ్యక్షుడు మరియు టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొద్దు భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో తీసుకు వచ్చిన డైరీ ఆవిష్కరణ ను తెలంగాణ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి చేతుల మీదిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా లా సెక్రటరీ తిరుపతి మాట్లాడుతూ తన స్వహస్తాలతో మొదటి సారిగా హయత్ నగర్ కోర్టు డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం మంచి అనుభూతిని కలిగించిందని అన్నారు,అతి త్వరలో హయత్నగర్ కోర్టు కు జడ్జిలను నియమించడం జరుగుతుందని అదే విధంగా ఇప్పుడున్న 4 కోర్టులు కాకుండా అదనపు కోర్టులు కూడా వచ్చే అవకాశం ఉందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొడ్డ బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ గతంలో కొంత మంది న్యాయవాదులు వారి స్వార్థం కోసం హయత్నగర్ కోర్టును ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా పనిచేయడం వల్లే అనేక సంవత్సరాలనుండి హయత్నగర్ కోర్టు కు డైరీ ,క్యాలెండర్ల ఆవిష్కరణ కు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు , బార్ అసోసియేషన్ గాని రాలేదని ఇప్పటినుండి ఫౌండర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని భిక్షపతి గౌడ్ తెలిపారు,ఈ కార్యక్రమం లో హయత్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, గ్రంధాలయ కార్యదర్శి మేకల సతీష్ పలువురు న్యాయవాదులు , సిబ్బంది పాల్గొన్నారు,

# బర్కత్ పురలో రోడ్డు ప్రమాదం...



- మానవత్వం చాటిన భారత స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా
- తీవ్రగాయాలతో రక్తస్రావం అవుతున్న మహిళను హాస్పత్రి లో చేర్పించిన స్విమ్మర్....
- అభినందనలు తెలియజేసిన పలువురు ప్రముఖులు, అభిమానులు

**వెలుతురు, హైదరాబాద్ 30, జనవరి :** భారత స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా మానవత్వం చాటారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళని స్వయంగా ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. కాచిగూడ డివిజన్ బర్కత్ పుర హౌసింగ్‌బోర్డు పార్క్ ప్రధాన రహదారి సమీపంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. అదే సమయంలో అటుగా వెళ్తు.. ప్రయాణం చేస్తున్నా క్వీని విక్టోరి యా ప్రమాదాన్ని చూసి వెంటనే స్పందించి, పోలీసులకు, అం బులెన్సుకు సమాచారం అందిం చారు. తీవ్రగాయాలతో రక్తస్రావం అవుతున్న మహిళను చూసి చలిం చిన క్వీని విక్టోరియా...గాయపడిన మహిళను స్వయంగా దగ్గరుండి సమీపంలో ని ఓ ఆస్పత్రికి తరలిం చారు. అంతే కాదు ఆమె డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందిం చాలని సూచించారు. అయితే ఇం టికి లేదా తమగమ్య స్థలానికి త్వ రగా వెళ్లాలనే క్రమంలో దయచేసి వాహనాలను వేగంగా నడపవద్దని విక్టోరియా కోరారు. రోడ్డు ప్రమా దంలో



గాయపడ్డ మహిళని మా నవత్వంతో హా స్పిటల్‌కు తర లించిన భారత స్విమ్మర్ ని పలు వురు అభినందించారు.

# లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో మహాత్మ గాంధీ వర్ధంతి



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 30**



స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో మహాత్మా గాంధీ వర్ధంతి నీ కరెస్పాండెంట్ సంజిత్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాంధీని బాపు అని ముద్దుగా పిలుచుకుంటారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'జాతి పితామహుడు' అని సంబోధించబడిన గాంధీజీ అహింసా (అహింస) మరియు సత్య (సత్యం) సూత్రాలను అనుసరించారు మరియు భారతదేశ స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను అనుసరించాలని కోరారు. గాంధీజీ, అహింసపై తన అచంచల విశ్వాసంతో, భారతదేశాన్ని వలస పాలన నుండి విముక్తి చేయడానికి తన జీవితమంతా అంకితం చేశారు. అతని స్థిరమైన ప్రయత్నాలు, బలం, తెలివి మరియు అభిరుచి ఆగస్టు 15, 1947న దేశంలో స్వాతంత్ర్యం పొందింది. జనవరి 30న నాథూరామ్ గాడ్సేచే 78 ఏళ్ల వయసులో న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ కాంపౌండ్‌లో కాల్చి చంపబడ్డాడు. మరియు తుది శ్వాస విడిచాడు. అని మహాత్మ గాంధీ జీవిత విశేషాలు పిల్లలకు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో కరెస్పేడెంట్ సంజీత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాలు నిర్భయంగా రాసే పత్రిక 'ప్రజా సంగ్రామం'

- కాళేశ్వరం ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ భూక్య హరిరామ్
- ఘనంగా ప్రజా సంగ్రామం 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ
- ఎడిటర్ సగరపు ప్రసాద్ కృషి అభినందించిన భూక్య హరిరామ్





**హైదరాబాద్, వెలుతురు జనవరి 30:** అనునిత్యం ప్రజల పక్షాన ఉంటూ నిజాలు నిర్భయంగా రాసే పత్రిక 'ప్రజా సంగ్రామం' అని కాళేశ్వరం ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ భూక్య హరిరామ్ అన్నారు. ప్రజా సంగ్రామం తెలుగు దినపత్రిక ఎడిటర్, తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రజా సంగ్రామం 2025 నూతన క్యాలెండర్, డైరీ నీ గురువారం ఎర్రమంజిల్లోని కార్యాలయంలో భూక్య హరి రామ్ ఆవిష్కరించారు. అనంతరం హరిరామ్ మాట్లాడుతూ సమాజంలో నాలుగో పాదంగా పిలవబడి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా దిన పత్రికల సేవలు ఎనలేనివని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా హరి రామ్ కు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హరి రామ్ ను సగరపు ప్రసాద్ ఘనంగా సన్మానించారు.

# ఇబ్రహీం పట్నం లో జరిగిన ఆర్ఎంపి, పీఎంపీ సమావేశం

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 30:** తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో గురు వారంఇబ్రహీంపట్నంనియోజకవర్గంలోఆర్ ఎం పి , పీఎంపీ వైద్యుల సమావేశం జరిగింది, ఈ కార్యక్రమం భారత్ ఫంక్షన్ హాల్ A/C 2, మంచాల రోడ్ , ఇబ్రాహీం పట్నం లో మీటింగ్ జరుగగా అన్ని మండలాల్లో ఉన్న ప్రతి ఆర్ ఎం పి , పీఎంపీ వైద్యుడు తప్పకుండా హాజరై వారివారి వ్యక్తిగత సెల్ ఫోన్ తో హాజరు కావడం జరిగిందని అశోక్ తెలిపారు.ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పేషెంట్ లను చూడాలన్న వారికి టెస్టులు రాయలన్నా పేద ప్రజలకు ఆర్థికంగా కష్టంగా ఉన్న పరిస్థితి లో వారికి మెరుగైన వైద్యం అందించాలని మనకు చాలా అరుదైన చక్కటి అవకాశం కలిపిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి బిసం మేనేజింగ్ డైరెక్టర్, బీపీ ప్రైవేట్ లిమిటెడ్.అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని ప్రతి ఆర్ ఎం పి , పిఎంపి సద్వినియోగం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమృత్ స్వాస్త్ భారత్ ఇంచార్జి లావణ్య కుమార్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి ,మరియు రాష్ట్ర కార్యదర్శులు మోహన్ చారి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, మంచాల మండల అధ్యక్షుడు ఎండి . జంగిర్, యాచారం మండల అధ్యక్షుడు మంద.మహేందర్, బుచ్చిరెడ్డి, ఎండీ .సలీం, ఏ .గోపి, జితేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.






# మహాత్మా.. కాంగ్రెస్ కు బుద్ధి ప్రసాదించు..

- బిఆర్ఎస్ నాయకుల వినతి...



**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పోరాటం చేస్తామని బిఆర్ఎస్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు ప్రభుత్వం ఏర్పడి 420 రోజులవుతున్నా హామీలు నెరవేర్చకపోవడంపై గురువారం కేపీహెచ్బీ కాలనీ 1వ రోడ్ లోని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు లతో కలిసి ఆమె గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఆరు గ్యారంటీలు 420 హామీలు వంద రోజుల్లో చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత వాటి గురించి పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ గడిపేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులకు మహాత్మా గాంధీ తగిన బుద్ధిని ప్రసాదించాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ హామీలన్నీ నెరవేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ఎర్రబెల్లి సతీష్ రావు, వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ ఆశయాలు, ఆలోచనలు ప్రతి ఒక్కరూ పాటించాలి..

- యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్...




**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:** జాతిపిత,గాంధీ ఆశయాలు ,ఆలోచనలు ప్రతి ఒక్కరూ పాటించాలి అని యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ అహింస అనే అయుధం తో సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మా గాంధీజీ ఒకరు అని అన్నారు. ఆయన మనకు అహింస, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి, వాటిని వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించారని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతి వ్యక్తికి ఆదర్శం అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, రవీందర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు మరో అవకాశం..

- శంషిగుడా వార్డ్ కార్యాలయంలో దరఖాస్తు నమోదు చేసుకోవాలి..

- యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్...



**కూకట్ పల్లి జనవరి 30 వెలుతురు:** ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను గురువారం రామకృష్ణ గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు, ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్ లైన్ లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, ఆపరేటర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మాల్కాజ్ గిరి కలెక్టరేట్ లో గాంధీ వర్ధంతి కార్యక్రమం

- కార్యక్రమంలో మౌనం పాటించిన అధికారులు





**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, జనవరి 30:**
మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరం లో గురువారం నాడు మహాత్మా గాంధీ వర్ధంతి, అమర వీరుల స్మారక దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది రెండు నిముషాల పాటు అమర వీరులకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని విభాగాల అధికారులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# అందరికీ ఆదర్శ ప్రాయుడు గాంధీ

## - మన్నె గోవర్ధన్ రెడ్డి



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, జనవరి 30:**
దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి మహాత్మా గాంధీ అందించిన అమూల్యమైన సేవలు, చేసిన త్యాగాలు అందరికీ ఆదర్శప్రాయమని ఖైరతాబాద్ నియోజక వర్గం బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు బీఆర్ ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో జరిగిన గాంధీ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర నివాళులర్పించినట్లుగా తెలిపారు.ఖైరతాబాద్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి తీరుతామని మన్నె గోవర్ధన్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# లంగ్డీ జాతీయ స్థాయి పోటీలకు కుంట్లూరు విద్యార్థినులు

**వెలుతురు,పెద్దఅంబర్ పేట్ , జనవరి 30,**



పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధి లోని కుంట్లూర్ గ్రామానికి చెందిన ఇరువురు విద్యార్థినులు లాంగ్డి పోటీల్లో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కుంట్లూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీరాములు, శ్రీలత దంపతుల కుమార్తెలు యశశ్విని, యజ్ఞ స్థానిక లు వారు కుంట్లూరు గ్రామంలోని వ్యాస్ మోడల్ స్కూల్ లో చదువుతున్నారు. చిన్ననాటి నుండే క్రీడలపై ఆసక్తి ఉన్న యశశ్విని, యజ్ఞ లాంగ్డి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు నేడు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు, ఇటీవల హైదరాబాద్ నగరంలోని కాటేదాన్ రవీ బ్రిలియంట్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. కాగా తమిళనాడులో ఈ నెల 31 నుండి ఫిబ్రవరి రెండవ తారీకు వరకు జరిగే పోటీల్లో వారు పాల్గొంటారు, ఈ సందర్భంగా విద్యార్థినులను వ్యాస్ మోడల్ స్కూల్ క్రీడా కోచ్ లు నీలేష్, శేఖర్ తో పాటు క్రీడా అభిమానులు, కుంట్లూరు గ్రామస్థులు వారిని అభినందించారు.

# గాంధేయ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్



**వెలుతురు హైదరాబాద్,30, జనవరి:**
గాంధేయ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తెలంగాణ తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె. దశరథ్ అన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గంలోని కాచిగూడ, గోల్నాక, బాగ్ అంబర్ పేట, నల్లకుం ట, అంబర్ పేట డివిజన్లలోని ఆయా ప్రాంతా ల్లోని గాంధీ విగ్రహాలకు, చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలోని బాపూ ఘాట్ వద్ద జరిగిన కార్యక్రమంలోహైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టితో కలిసి తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. బాపూజీ చూపిన సత్యం, అహింస మార్గాలు భావితరాలకు బంగారు బాటలుగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పలువురు ప్రముఖులు ఉన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- లేనిపక్షంలో వేలాదిమంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తాం
- బీసీ విద్యార్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతల రామ్మూర్తి గౌడ్ మరియు ఎంబిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్




**హైదరాబాద్ వెలుతురు జనవరి 30:**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయిన కూడా విద్యార్థుల రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ట్యూషన్ ఫీజు పట్ల నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు గడిచిపోతుంది అయినా కూడా గడిచిన తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ ఇవ్వకుండా నానా అవస్థలకు గురిచేస్తుంది ఒకపక్క కాలేజీ యజమాన్యాలు మరొక పక్క ప్రభుత్వ నిర్లక్ష్యాలు రెండిటి నడుమ విద్యార్థులకు చదువుకు దూరమై కనీసం పరీక్ష ఫీజులు కట్టలేక ల్యాబ్ సెంటర్ల దగ్గర రక్తాన్ని అమ్ముకొని పరీక్ష ఫీజులు కట్టుకోవాల్సిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతుందని, ఇంతటి దుర్మార్గమైనటువంటి పరిస్థితి భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని మాటలకే పరిమితైన ఈ ప్రభుత్వాన్ని ఇక సహించేది లేదని రామ్మూర్తి గౌడ్ బడేసాబులు ఆవేదన వ్యక్తం చేశారు, దావూస్కు వెళ్లి కోట్ల రూపాయలు తీసుకొచ్చాను అన్న ముఖ్యమంత్రి గారు ఆ డబ్బులు అన్ని ఏం చేస్తున్నారని వాళ్ళ అడ్వటైజ్మెంట్లకు వాళ్ళ యాడ్లకి ఇచ్చే పైసలమందం ఖర్చు పెడితే డిగ్రీ ఇంటర్ ఇంజనీరింగ్ కళాశాలల సగం రియంబర్స్మెంట్ లు వస్తాయని దాంతో కొంచెం కళాశాలలో ఉపశమనగా మారుతుందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తుపెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇలాంటి తల తోక లేని పనులు గడిచిన ప్రభుత్వంలో చేయడం వలనే వారిని గద్దించామని ఈ విషయాన్ని ఇప్పటి ముఖ్యమంత్రి ఎప్పుడూ మర్చిపోవద్దని ఇక పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అనే విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థులు గుర్తించుకోవాలని చెప్పారు ఫిబ్రవరి అసెంబ్లీ సమావేశాల వరకు విద్యార్థులకు రావాల్సిన పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ట్యూషన్ ఫీజులు అద్దె భవనాల అద్దెలు మెయింటెనెన్స్ ఇవన్నీ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించకపోతే అసెంబ్లీలను కూడా ముట్టడిస్తామని సచివాలయంలోని కూడా ముట్టడిస్తామని తక్షణమే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘం మరియు ఎంబీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

# గంజ్ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

- విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన శుభవేళ..

**భువనగిరి వెలుతురు జనవరి 30:**




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రేణుక ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సారధ్యంలో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9వ తరగతి , 10 వ తరగతి విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం రోజు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 380 మంది విద్యార్థులలో సుమారు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు అధికారులుగా పాఠశాల గురువుల ఆదేశాల మేరకు వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యను బోధించారు. అధికారులుగా వ్యవహరించిన విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అసంపూర్తిగా నిలిచి ఉన్న పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు చాలా బాగుందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం. మనిషా తనకు అప్ప చెప్పిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించగా పర్యవేక్షణ అధికారులు సిహెచ్ నాగేశ్వరి ఎంఈఓ , ఆర్జెడిగా జి. లక్ష్మీ ప్రసన్న , జిల్లా విద్యాధికారిగా పెంట హర్షమల్లిక వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ కూర అఖిల, అడిషనల్ కలెక్టర్గా ఊహిత అనే విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన తీరును పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బహుమతి ప్రధానోత్సవాలు చేసి విద్యార్థులను అభినందించారు.

# మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...





**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
భారత జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో గల విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, గులాబీ శ్రేణులు పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం తెలంగాణా రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఇచ్చిన 420 హామీలలో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వంనికి సతబుద్ధి ఇవ్వాలని ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో BRS శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు గాంధీ అని అన్నారు . దేశానికి గాంధీ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరినీ ప్రభావితం చేసిన ఏకైక వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజీమ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్, హెల్మెట్ల పంపిణీ

- సంస్థకు అభినందనలు తెలిపిన ట్రాఫిక్ సీఐ సుమన్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ నాసిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త కె. సంతోష కుమార్ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి 50 ట్రాఫిక్ సేఫ్టీ జాకెట్స్, హెల్మెట్ లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ నాసిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త కె సంతోష్ కుమార్ వాహనదారులకు రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించవలసిన ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, జాతీయ రహదారి పై ప్రయాణ నిబంధనలు, వాహన చట్టాలు, వాహన అతి వేగం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ నాసిక్, మహీంద్ర లాజిస్టిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్, సమన్వయకర్త కె. సంతోష కుమార్ తోపాటు సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ సుమన్, ట్రాఫిక్ ఎస్ ఐ రాములు, మహీంద్ర లాజిస్టిక్ సిఎస్ఆర్ మేనేజర్ శ్యామ్ రావు, అనిల్ కుమార్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.



# జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
సత్యం అహింసలను మార్గాలుగా ఎంచుకొని మన దేశానికి స్వాతంత్రం సాధించిన వీరుడు.. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ద్వారా భరతమాత దాస్య సుంకలాలను తెంచిన మహానీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 76వ వర్ధంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయంలోని విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెజిటకం రాజగోపాల్ , ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కర్నెకోటి బాలచందర్, సహాయ కార్యదర్శులు గంటాజి రాజగోపాల్, తులసీదాస్ గుప్తా, కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షులు యెల్గోయి శ్రీకాంత్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 30 :**
నారాయణఖేడ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మునియాల మాణిక్ ప్రభు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస సత్యాగ్రహాలతో బ్రిటిష్ పాలకులను దేశం నుండి తరిమి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారం కృష్ణమూర్తి. జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరు రాజు, సంఘం నాయకులు పంతంగి రమేష్, బి. గంగయ్య, రత కంటి రవీందర్, దారం కృష్ణమూర్తి, గుజ్జల్ వార్ సంతోష్ కోటగిరి ప్రభు రాజ్, అర్థం సురేష్, గంగ చంద్రశేఖర్ కన్నయ్య గారి భూమయ్య, దత్త సంగమేశ్వర్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ మహాదేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక కార్యక్రమం

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 30 :**



నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ కమాన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న భక్త మార్కండేయ మహాదేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక కార్యక్రమాన్ని గురువారం మార్కండేయ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి మూడు నుండి ఆరో తారీఖు వరకు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల గురించి బ్రహ్మశ్రీ గురురాజు శర్మ పద్మశాలీలకులభాంధవుల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక రాసి చదివి వినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తారీఖున నిర్వహించనున్న మార్కండేయ జయంతి కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు.కార్యక్రమంలో పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

- చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం వెలుతురు జనవరి 30:** గురువారం కేసముద్రం స్టేషన్ లో కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవలే ఎన్నికైన మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అందరి సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎర్రం శెట్టి అశోక్ కుమార్,తరాల వీరేష్ యాదవ్,యువజన నాయకులు రియాజ్ ఖాన్,బాసంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి లేని నిరుపేదలందరికి ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 30**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే 12 వేలు రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని అన్నారు.ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో లక్షలాది పేదలు ఉన్న ఉపాధి హామీ పథకం అమలు లేకపోవడం వలన లక్షలాది మంది పేదలు ఈ పథకం పొందలేకపోతున్నారని, ఇలాంటి షరతులు పెట్టడం వలన నిజమైన పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని ఆమె అన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన రామన్నపేట మండలం టిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 30**

మండల కేంద్రంలో మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ మండల నాయకులు మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి అమలు చేయక ప్రజలను మోసం చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం. బద్దుల రమేష్, ఎస్ కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్. నాయకులు బత్తుల వెంకన్న, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, బొడ్డు అల్లయ్య, ఎండి అజాజ్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, బొడ్డుపల్లి రాజు, మద్దెపూరి పద్మయ్య, నల్ల సైదులు, లవణం ఉపేందర్, ఎండి మోసబ్, కొండగడప చింటూ, ఎండి అంజాద్, కుక్కు సాయి వంగాల సంపత్ కళ్లెం స్వామి, వంగాల బాబు, రేముడాల వెంకన్న, మెడబోయిన నరేష్, కర్రె శీను, నోముల పెద్ద శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 30**



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం వేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, నోముల చిరంజీవి మాదిగలు మాట్లాడుతూ, రేపు ఉదయం 11 గంటలకు భువనగిరికి మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా రేపు ఉదయం 9 గంటలకు రామన్నపేటలో డప్పు చప్పుళ్ళతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భువనగిరిలో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు సన్నహాక ర్యాలీకి బయలుదేరి విజయవంతం చేయడానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మాదిగ ప్రజాప్రతినిధులు, మాదిగ ఉద్యోగస్తులు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు వంగాల మారయ్య మాదిగ, కక్కిరేణి రవీందర్, కొమ్ము శేఖర్, మేడి రాజు, నోముల విష్ణు,నోముల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 30**

ప్రభుత్వాలు అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అన్నారు. స్థానిక శ్రీ ఇందు కళాశాలలో ఎస్ఎఫ్ఐ రావన్నపేట 21వ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారిందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం విద్యలోకి మతోన్మాద బాబాయిలని ప్రేరేపిస్తూ, నూతన జాతీయ విద్యా విధానంతో, విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందన్నారు. యూనివర్సిటీల్లో బీసీలను ఇష్టారాజ్యంగా నియమిస్తూ, వ్యక్తిగత ఎజెండాను అమలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు విద్య విధానాన్ని సమూలంగా మారుస్తామని చెప్పి అడుగు ముందుకే లేదన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ పెట్టారు తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రభుత్వ బడులు మూతబడుతున్న చూస్తూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు అలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు పోరాడాలన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నీలా ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యా విధానం కోసం పోరాడాలని విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. గతకాలం నుండి రామన్నపేట ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ అనేక సమస్యలపై పోరాటం చేసిందని అదే వారసత్వానికి కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మేకల శివకుమార్, పుట్టల ఉదయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బత్తిని సందీప్, గట్టు నరేష్,సహాయ కార్యదర్శిగా భూక్యా సంతోష్ నాయక్,నిఖిల్, గొరిగే ధనలక్ష్మి, బోనగిరి లోకేష్, ఉమ, మౌనిక, సాయి ప్రసన్న, అరుణ్ తొ పాటు 15మందితో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది.

## బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమం..

- కక్కిరేణి గ్రామ పాశుద్ధ కార్మికులకు చిరు సత్కారం...




**రామన్నపేట వెలుతురు జనవరి 30:**

రామన్నపేట మండలంలో కక్కిరేణి గ్రామంలో గురువారం రోజున బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూజాతిపిత శాంతి, అహింస, మానవసేవను ఆయుధాలుగా తీసుకుని స్వాతంత్ర్య సమరంలో విజయం సాధించిన త్యాగమూర్తి మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పాటుపడిన నాయకుడు మహాత్మ గాంధీ అని మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జాతిపితగా భారతీయులందరిచే ఆదరింపబడే స్వాతంత్ర సమరయోధుడు. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన మహాత్మాగాంధీ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహ, కిషన్, రమేష్, కవిత, బిక్షం, యశోదలకి బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛభారత్ లో భాగంగా చిరు సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు దాచేపల్లి ఈశ్వరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ జి, గణేష్, గోపాల్ రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, గ్రామ పెద్దలు కన్నెబోయిన జగన్ సోమేశ్వర్ రావు, చిల్ల శ్రీను, దాచేపల్లి మల్లయ్య, దేవేందర్, బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, అంగన్వాడీ టీచర్స్ ఉమా, యశోద, సుధా, భాషకర్ల నరేందర్ రెడ్డి, అంకిరెడ్డి యాదయ్య, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువజన క్రీడ ఉత్సవాలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 30**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రామన్నపేటలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి సహకారంతో రెండు రోజులపాటు యువజన క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల పోటీలను డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ ప్రవీణ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ , అథ్లెటిక్స్ లో 100 మీటర్స్ రన్నింగ్, 200 మీటర్స్ రన్నింగ్ లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహించడం జరిగింది. నేడు ముగింపు సమావేశంలో విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాహత్ ఖానం ముఖ్యఅతిథిగా పాల్గొని మెమొంటోలను, సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత అవసరమని, విద్యార్థులు క్రీడలలో ముందుండి మానసిక పరిపక్వతను సాధించాలని కోరారు. అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకొని వివిధ క్రీడాంశాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్న బాబు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ల విధుల్లోకి తీసుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 30 :**

నారాయణఖేడ్ మండల్ వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ల విధుల్లోకి తీసుకోవాలి ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణ కుమారి మంగళ నవనీత సుశీల బాలమణి అంజమ్మ శశికళ సునీత భాగ్య ప్రమీల అంగన్వాడి భవనం పైకప్పు కూలడంతో అంగన్వాడి టీచర్ ని సస్పెండ్ చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంచార్జ్ సిడిపిఓ సుజాతను మరియు అంగన్వాడీ టీచర్ అంబికను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడి టీచర్లు డిమాండ్ చేశారు.

# ఎక్సగ్రేషియా అందక ఎదిరిచూస్తున్న గీతాకార్మిక కుటుంబాలు

**జయశంకర్ జిల్లాలో తాటిచెట్టుపై నుండి పడి మరణించిన గీతా కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన జక్కే వీరస్వామిగౌడ్**



**మొగుళ్లపల్లి మండలం వెలుతురు జనవరి 30:**

జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇసిపేట గ్రామంలో గత వారం రోజుల క్రితం గాజుల మొగిలి గౌడ్ అనే వ్యక్తి తాటిచెట్టుపై నుండి పడి మృతి చెందాడు ఈ రోజు అతని కుటుంబాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పరామర్శించి అతని చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం వీరస్వామిగౌడ్ మాట్లాడుతు పాలకులు మారితే తమ బతుకులు మారుతాయని కలలుగన్న కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆదరణ లభించటంలేదని దాదాపుగా గత రొండు సంవత్సరాలుగా తెలంగాణలో ఎంతో మంది చనిపోయారని చాలా మంది గాయపడ్డారని కొందరు గాయపడి మంచానికే పరిమితం అయ్యారని ప్రభుత్వం వెంటనే ఎక్సగ్రేషియా విడుదల చేసి ఆదుకోవాలని వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు.గత ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు పట్ల అధికారపార్టీకి చిత్తశుద్ధిలేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నదని దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజురోజుకూ ప్రశ్నార్థకమౌతుందని గత సర్కార్ తమను పట్టించుకోలేదని అందుకే గద్దె దింపి ఇంటికి సాగనంపారని కొత్త ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశపడిన వారికి నిరాశే ఎదురవుతున్నదని వీరస్వామి గౌడ్ అన్నారు. రాష్ట్రంలో కల్లు గీతసొసైటీలు 4366, టియఫ్టిలు 3709 ద్వారా సభ్యత్వం కలిగిన వారు రెండు లక్షల 18 వేల మంది ఉన్నారని వృత్తి చేస్తూ సభ్యత్వం లేనివారు ఇంకా వేలాది మంది ఉన్నారని సుమారు ఐదు లక్షల కుటుంబాలు వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని ఏ వృత్తిలో లేని ప్రమాదాలు ఒక్క కల్లుగీత వృత్తి లోనే ఎక్కువగా ఉన్నాయని ఈ పదేండ్ల కాలంలో దాదాపు 5450మంది ప్రమాదానికి గురయ్యారు వీరిలో 778 మంది చనిపోయారని దీన్నిబట్టి గీతవృత్తి ఎలాంటి ప్రమాదకరమైందో అర్థం చేసుకోవచ్చని వీరస్వామి గౌడ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత కార్మికులకోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుందని ఎందుకంటే వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును తప్ప మిగతా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని జులై 14న అబ్దుల్లాపూర్‌మెట్‌లోని లష్కర్ గూడాలో గీత కార్మికులతో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి కాటమయ్య రక్షణ కవచం విడుదల చేసి అనేక హామీలిచ్చారని మాటలు తప్ప చేతలులేవని గారడి మాటలతో కాలం వెళ్లా దిస్తున్నారని కాటమయ్య రక్షణ కవచాన్ని అందరు గీతా కార్మికులకు తక్షణం అందించి ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు అయితే ఈ 8 నెలల కాలంలో పదివేల మందికి ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి రక్షణ కవచాన్ని పంపిణీ చేశారు. ఇంకా పదివేల మందికి మంజూరు చేశారు ఇది మంచి విషయమే కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రెండు లక్షల 50 వేల మంది గీతకార్మికులు ఉన్నారు. సభ్యత్వం లేకుండా వృత్తి చేసేవాళ్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. కొన్ని గ్రామాలకు అసలు రక్షణ కవచాలు ఇంతవరకు అందలేదు. వచ్చిన గ్రామాలకు కూడా ఒకటి రెండు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరి మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి వారు రక్షణ కవచాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే ఈ మధ్య కాలం లోనే పందొమ్మిది మంది గీత కార్మికులు వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి చనిపోయారు. ముందే రక్షణ కవచం ఇచ్చి ఉంటే బతికేవారు కదా కుటుంబాలు కూడా రోడ్డున పడెవి కాదు కదా అని వీరస్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఎన్నికల ప్రణాళికలో వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి వికలాంగులైన వారికి నెలరోజులలోపు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని ఇచ్చారని హామీ హామీగానే మిగిలిపోయిందని మాములుగా దెబ్బలు తలిగిన వారికి 10 వేలు కాకుండా 2 లక్షలు వరకు పెంచి ఇవ్వాలని వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఎక్సగ్రేషియా అందక బాధిత కుటుంబాలు కుటుంబ పోషణకు కూలీపనులు చేసుకుంటూ బతుకులీడు స్తున్నారని జులైలో జరిగిన సభలోనే ముఖ్యమంత్రి ఈ డబ్బులు ఇప్పుడే విడుదల చేస్తామని చెప్పారని 8 నెలలు గడు స్తున్నా ఆచరణకు నోచుకోలేదంటే గీతకార్మికులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదన్నారు. అలాగే వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహనసంస్కారాల కోసం రూ.25వేలు గాయాలైనవారికి రూ.15వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారని తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి ఆదుకోవాలని కొత్తగా పథకాలు పెట్టకపోగా ఉన్న సాయాన్ని కూడా అర్థంతరంగా నిలిపివేశరని వీరస్వామి గౌడ్ విమర్శించారు. వెంటనే ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాలని గౌడ గీతా కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు జక్కే రమేష్ గౌడ్ గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు గాజుల పర్శరాములు గౌడ్ గ్రామ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కార్యాలయంలో జహిరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైనా రూ. 4,18000 ల విలువ కలగిన చెక్కులను న్యాల్ కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొగుడం పల్లి మండల అధ్యక్షులు మహ్మద్ మక్సుద్ అహ్మద్, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, సినియర్ నాయకులు ఉగ్గేల్లి రాములు లబ్ధిదారులకు అందించారు.
ఈ రోజు చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు
1.తమ్మలి మల్లమ్మ రూ. 60000లు,
2.కమటం మల్లికార్జున్ రూ. 60000లు,
3.యనగుంది రామ్ రెడ్డి రూ. 60000లు,
4.ఉరడి నర్సింహులు రూ. 60000లు,
5.పోట్టుపల్లి సిద్ధమ్మ రూ60000లు,
6.అబ్దుల్ రావుఫ్ రూ. 57,500లు,
7.అవుసలి ఈశ్వరప్ప రూ. 25000లు,
8.చిట్టారి అంజమ్మ రూ. 35,500లు యున్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కి, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి.అర్.ఎస్ సీనియర్ నాయకుడు కుమ్మరి రమేష్



**తూప్రాన్, వెలుతురు జనవరి, 30:**
తూప్రాన్ మున్సిపల్ పడాల్ పల్లి కి చెందిన ప్రముఖ బి.అర్.ఎస్ నాయకుడు కుమ్మరి రమేష్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కూల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు ఉదయం తూప్రాన్ లోని దుర్గా దేవి రియల్ ఎస్టేట్ కార్యాలయ వేదికగా తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. బి.అర్.ఎస్ నేతలు కుమ్మరి రమేష్ కు బల్ రాంరెడ్డి లకు కాంగ్రెస్ సీనియర్ యువ నేత చిట్కుల మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి లాంఛనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. వారి వెంట పలువురు బి.అర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కుమ్మరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనేక ఉద్యమాలు చేసి పార్టీ కోసం ఎంత సేవా చేసిన తగిన గుర్తింపు లభించక, సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షించి , ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌరవ చిట్కుల మహిపాల్ రెడ్డి అన్న గారి ఆహ్వానం తో స్పందించి కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. టైగర్ మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీ కి అలాగే ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టి అందరినీ కలుపుకొని పోయి అందరివాడు లాగా నేను ఉన్నా అనే ఒకే ఒక ధైర్యం తో కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. మహిపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పట్టిష్టవంతంగా తీర్చి దిద్దుమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, గరిగె నర్సింగ్ రావు, కొక్కొండ శశి భూషణ్ రెడ్డి, కొక్కొండ దీపక్ రెడ్డి, పోతరాజు దన్ రాజు, సబ్బనీ వెంకటేష్, షారుక్ భాయ్, ఎం.పి.పి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఉపాధి హామీ కూలీలకు 20 లక్షల ఎక్షగ్రేషియా చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్


**అక్కన్నపేట వెలుతురు జనవరి 30:**





ఉపాధి హామీ పనులు చేస్తూ ప్రమాద వశాత్తు మరణించిన కూలీలకు 20 లక్షల ఎక్షగ్రేషియా ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో గురువారం రోజున ప్రతి రోజు కూలీగా వెళ్లినట్లే వెళ్లి ప్రమాద వశాత్తు మొరం గడ్డ కూలి మట్టి రాళ్లు కూలీలపై పడి తల్లి, కూతురు కందారపు సరోజన, అన్నారి మమత లు మరణించడం చాలా బాధాకరం అని, వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆడుకోవాలని, గాయపడిన వారికి ప్రభుత్వమే వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. ఇట్టి ప్రమాద సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించాలని,పని ప్రదేశాల్లో ప్రధమచికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. మరణించిన కూలీల కుటుంబాల పిల్లలకు విద్యతో పాటు ఇంటి సౌకర్యం, ఇందిరమ్మ భరోసా పథకం అమలుచేయాలని, ఉపాధి కూలీలందరికి కేంద్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, భద్రత చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు

## ఆధునిక ఉద్యానవన సాగులో యువ రైతు కృషిని ప్రశంసించిన బీజేపీ జాతీయ నాయకులు

- ఆధునిక వ్యవసాయ విధానాలను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తాం..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో ఉద్యానవన సాగులో ఉద్యమ శీల రైతు, యువ పారిశ్రామికవేత్త బసంతాపూర్ రమేష్ రెడ్డి తన ఆధునిక తోటివనం (హార్టికల్చర్) విధానాలు మరియు ఎప్పటికప్పుడు ఆవిష్కరణలను అనుసరిస్తూ డ్రాగన్ ఫ్రూట్, ఆఫ్-సీజన్‌లో వాల్మెలన్ సాగులో విప్లవాత్మక



మార్గాన్ని ఏర్పరచుకున్నారు. జహీరాబాద్ 2 టౌన్ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న రమేష్ రెడ్డి, ఈ ప్రాంతాన్ని ఆధునిక వ్యవసాయ నూతన సాంకేతికతలతో ప్రగతిపథంలోకి తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం రంజోల్ గ్రామంలోని ఆయన డ్రాగన్ ఫ్రూట్ తోటను ప్రముఖ రాజకీయ నేతలు సందర్శించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నేతృత్వంలో, చెవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజి రెడ్డి, సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోదావరి, మరియు జైపాల్ రెడ్డి (మాజీ డిసిసిబి చైర్మన్), గొల్ల భాస్కర్, విజయేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి (జాగృతి), జగన్ (కన్వీనర్), శ్రీనివాస్ గౌడ్, అరుణ్, పూల సంతోష్, జీవన్ జైన్ తదితరులు హాజరై రమేష్ రెడ్డి ఆధునిక వ్యవసాయ విధానాలను దగ్గరగా గమనించారు. ఈ సందర్భంగా నేతలు రమేష్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త పంటల సాగు, ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ మరియు ఆఫ్-సీజన్‌లో వాల్మెలన్ సాగుపై ఆయన కృషిని ప్రశంసించారు. పరిశోధనాత్మక వ్యవసాయ విధానాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మారుస్తాయని, అలాగే దేశాన్ని అధిక విలువ గల పంటలలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే దిశగా ఈ రకమైన నూతన ప్రయోగాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన దిగుబడులు, అధిక లాభదాయకతను అందించే దిశగా రమేష్ రెడ్డి వ్యవసాయంలో చేస్తున్న ఆవిష్కరణలు దేశవ్యాప్తంగా స్ఫూర్తిదాయకంగా మారాయని ప్రశంసించారు. బీజేపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇలాంటి ఆధునిక వ్యవసాయ విధానాలను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## 9వ డివిజన్ ఆటోనగర్ లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు..



**కరీంనగర్ వెలుతురు జనవరి 30:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ ఆటోనగర్ లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ , స్థానిక ప్రజలు గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నిళ్లుగా ఆటోనగర్కు వెళ్లడానికి స్థానిక ప్రజలు ఉపయోగిస్తున్న రహదారిని మూసి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయంపై లోగడ 12రోజుల క్రితం విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే టౌన్ ప్లానింగ్ అధికారులను పంపి రహదారిని యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ రహదారి స్థలం వద్ద అడ్డుగా అక్రమ కట్టడం కోసం ఆ ప్రాంతంలో వేసిన ఇసుక సిమెంట్ బ్రిక్స్ తో ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే రహదారి కి అడ్డుగా ఉన్న నిర్మాణ సామాగ్రిని తొలగించడానికి చర్యలు తీసుకొని, యధావిధిగా రహదారిని కొనసాగించే చర్యలు చేపట్టాలని కమిషనర్ కి వారు విజ్ఞప్తి చేశారు . అలాగే రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ ఈ సందర్భంగా కోరారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**జహీరాబాద్ వెలుతురు జనవరి 30:**
డివిజన్ లోని పోలీస్ సిబ్బందికి, పత్రికేయుల కోసం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని జహీరాబాద్ డి ఎస్పీ రామ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో జహీరాబాద్ పోలీస్ డివిజన్ పరిధిలోని పోలీస్ లకు, వారి కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు బాలాజీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఈ పరీక్షలలో ముఖ్యంగా ప్రతి ఒక్కరికి రక్త పరీక్ష, బీపీ, షుగర్, ఈ సి జి, లతో పాటుగా ప్రత్యేకంగా దంత, కంటి పరీక్షలను నిర్వహించి వారికి తగు జాగ్రత్త లు తెలిపారు. అనంతరం ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు, జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐలు శివలింగం, హనుమంతు, ఎస్సైలు కాశీనాథ్, రాజేందర్ రెడ్డి, ప్రసాదరావు, నరేష్, రాజశేఖర్, డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల పోలీస్ సిబ్బందులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**రాజన్న సిరిసిల్ల,జనవరి30( వెలుతురు):**
రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి చెందిన అజ్మీరా కల్యాణ్ నాయక్(29) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి 7వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కల్యాణ్ నాయక్‌ను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం గర్జనపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుష్మ, కుమార్తె అభియుక్త, కుమారుడు అభిషేక్ ఉన్నారు.

## చేద బావి నుండి వేడి నీరు...

- భయాందోళనలో గ్రామస్తులు
- భావి లో నుండి వింతగ వేడి నీరు, ఆశ్చర్యకరంగా చూసేందుకు ఎగబడుతున్న జనాలు.







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 30:**
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదాపూర్ కు చెందిన ఆవునూరి మదూకర్ ఇంటి ఆవరణలోని త్రాగునీటి బావిలో నుండి గత ఐదు రోజుల గా వేడి నీళ్ళు వస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది, ఈ వింతను చూసేందుకు జనాలు తండోపతండాలుగా వస్తున్నారు, దీనిపై పలువురు ఆశ్చర్యానికి గురవుతూ భావిలోనుండి వేడి నీళ్ళు రావడం వింతగా ఉంది దీనిని చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు, చుట్టూ ప్రక్కల ఇండ్ల వారు ఈ నీటిని తీసుకువెళ్ళి స్నానాలు చేస్తూ నీటి వెచ్చదనాన్ని ఆస్వాదిస్తున్నారు దీనిపై భూగర్భ జలాల శాఖ అధికారులు స్పందించి ఈ నీటిని పరీక్షలకు పంపి ప్రజల భయాందోళనలకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తూప్రాన్ సాయిబాబా ఆలయంలో ఉచిత మేఘా వైద్య శిబిరానికి భారీ స్పందన

- లయన్ డాక్టర్ ఎవి స్వామి ఆధ్వర్యంలో విజయవంతమైన హెల్త్ క్యాంప్
- అర్.వి.ఎం హాస్పిటల్ మల్టి స్పెషాలిటీ వైద్య శిబిరం
- లక్ష రూపాయల విలువైన మందులు పంపిణీ
- వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ
- వయో వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ
- ముఖ్య అతిథిగా హాజరైన చిట్కుల మహిపాల్ రెడ్డి






**తూప్రాన్, వెలుతురు జనవరి, 30:**
అన్నా అంటే నేనున్నా అని అహర్నిశలు ప్రజలకోసం పరితపించే హైకోర్టు సీనియర్ న్యాయవాది, సాయిబాబా ఆలయ చైర్మన్ లయన్ డాక్టర్ ఎవి స్వామి గారు చేస్తున్న సేవ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి జనం మెచ్చిన జనహృదయ నేత కు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. డాక్టర్ ఎవి స్వామి సీనియర్ కాంగ్రెస్ నేత అని అలాంటి వెంకట స్వామి అన్న సేవలను కొనియాడారు. తూప్రాన్ సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన ఉచిత మేఘా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం తూప్రాన్ ముద్దుబిడ్డ, హైకోర్టు సీనియర్ న్యాయవాది, సాయిబాబా ఆలయ చైర్మన్, లయన్ డాక్టర్ ఎవి స్వామి మాట్లాడుతూ బాబా ఆశీర్వాదంతో హెల్త్ క్యాంప్ కు భారీ స్పందన లభించిందని లయన్ డాక్టర్ ఎవి స్వామి పేర్కొన్నారు. సుమారు ఐదు వందల మంది నిరుపేద రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, టానిక్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రోగులు తండోప తండాలుగా తరలి రావడంతో హెల్త్ క్యాంప్ విజయవంతమైందని తెలిపారు. అర్.వి.ఎం మల్టి స్పెషాలిటీ లోని నిష్ణాతులైన వైద్య బృందం పర్యవేక్షణలో దాదాపు లక్ష రూపాయల విలువైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ చేశారు. అలాగే వయో వృద్ధులకు విలువైన చేతి కర్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అర్.వి.ఎం ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఏవి స్వామి పిలుపు మేరకు గురువారం సాయిబాబా ఆశీర్వాదంతో హెల్త్ క్యాంప్ కు అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. అర్.వి.ఎం ఆసుపత్రిలో అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సుపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్.వి.ఎం హాస్పిటల్ లో జనరల్ సర్జరీ, ఎముకలకు సంబంధించి, స్త్రీల వైద్యం, పిల్లల వైద్యం, ఈ.ఎన్.టి, కంటి, ప్లాస్టిక్ సర్జరీ, డెంటల్, చర్మ, చాతి, మానసిక వైద్యం, గుండె వైద్యం, యురాలజి,క్యాన్సర్, బ్లడ్ బ్యాంక్, ఐ.సి.యు, ఎక్స్ రే, ఈ.సి.జీ, అల్ట్రా సౌండ్, ఫార్మసీ, అంబులెన్స్ సౌకర్యం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్ తోపాటు పి.అర్.ఓ లు వి.గణేష్ రెడ్డి, సంతోష్ వైద్యులు డాక్టర్ అభినయ, డాక్టర్ చందన, డాక్టర్ ఝాన్సి, డాక్టర్ కీర్తి, డాక్టర్ సాత్విక, డాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, మనోహరబాద్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి, కొక్కొండ శశిభూషణ్ రెడ్డి, ఎనరెల్లి సదానందం, ఎం.పిపి వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అఫ్సర్, గరిగె నర్సింగ్ రావు, సబ్బనీ వెంకటేష్, కుమ్మరి రమేష్, బల్ రాంరెడ్డి, గౌతమ్ గౌడ్, పోతరాజు దన్ రాజు, ఆబోతు వెంకటేష్ యాదవ్, హజారు భాయ్, సమీర్ భాయ్, షారుక్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, చెంది శ్రీనివాస్, గజ్జెల్లి రాములు, సత్తయ్య, రాములు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కోడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి....

- తహసీల్దార్ కార్యాలయం లో పిర్యాదు.




**తిమ్మాపూర్ వెలుతురు జనవరి 30:**
తిమ్మాపూర్ మండలంలోని రాజకీయ పార్టీలకు సంబందించిన కోడ్ ఉల్లంఘన విషయంలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసారు. మండలంలోని రాజీవ్ రహదారి వెంట ఉన్నటువంటి రాజకీయ పార్టీల ఫ్లెక్సీ లను, హొర్డింగ్ లను, గోడ రాతలను తొలగించాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కమాన్ పై పార్టీ గుర్తులతో ఉన్న స్టిక్కర్ లను కూడా తొలగించాలని పిర్యాదు లో కోరారు. కోడ్ ఉల్లంఘన నిబంధనలు పాటించేలా వివిధ రాజకీయ పార్టీలకు నాయకులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఇన్వార్డ్ సెక్షన్ లో పిర్యాదు సమర్పించారు. బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్,మండల కార్యదర్శి సునీల్ రెడ్డి, అందె శేఖర్, బుడిగె మహేష్,ఉప్పులేటి ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశాయి.

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 30:**
గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీజేపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య తోపాటు ఆయన గురువారం ఉదయం పట్టణంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారులి ఇందులో భాగంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వాకర్స్ ను కలుస్తూ.. పరిచయం చేసుకుంటూ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్య వ్యవస్థ బాగుంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య కి జిల్లా ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.. కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి. దారట్ల జీవన్ బోయర్ విజయ్. తదితరులు ఉన్నారు

# ఆరుగురు ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి..

- పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.
- పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు శుభాకాంక్షలు తెలిపిన సీపీ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 30:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమీషనరేట్ అర్మ్డ్ విభాగం లో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ లు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా అట్టి అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏ సి పి సుందర్ రావు, ఆర్ ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై గల మెత్తే నాయకులే కావాలి

- పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యలపై నిలదీసే పాలకపక్షం దృష్టికి తీసుకెళ్లే నేతలను భాజపా గుర్తించి మద్దతు ఇవ్వడం జరిగింది
- ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 30:**
సమస్యలపై గల మెత్తే నాయకులే కావాలి పట్టభద్రులు ఉపాధ్యాయుల సమస్యలపై నిలదీసే పాలకపక్షం దృష్టికి తీసుకెళ్లే నేతలను భాజపా గుర్తించి మద్దతు ఇవ్వడం జరిగిందని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పరిచయం చేస్తూ వారికి మద్దతు ఇవ్వాలని కోరారు ప్రజాసేవలో సుదీర్ఘకాలం ఉన్న నేతలను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని భాజపా బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు ఇవ్వడం వల్ల సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని వారన్నారు విలువలతో కూడిన వ్యక్తిత్వం ఉన్న భాజాపా బలపరిచిన అభ్యర్థులను శాసన మండలికి పంపించాలని పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ మిత్రులను వారు కోరారు.. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మానంద్, లాలమున్న దారట్ల జీవన్ రత్నాకర్ రెడ్డి విజయ్ మయూర్ . తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సాంకేతిక ప్రదర్శన, అవగాహన ఉపయోగపడుతుంది







- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 30:**
విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సాంకేతిక ప్రదర్శన, అవగాహన ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ అండ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో డిఫెన్స్ అండ్ స్పెస్ ఎక్స్పో ను గురువారం ఆదిలాబాద్ లోని లిటిల్ ఫ్లవర్ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన ఎక్స్పో ను ఎమ్మెల్యే ప్రారంభించారు. డిఫెన్స్ లో వినియోగించే రాకెట్లు, స్పెస్లో ప్రయోగించిన శాటిలైట్ ఇతర వాటిని ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం ను విద్యార్థుల ఆదర్శంగా తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో పవన్ రావు స్కూల్ ప్రిన్సిపాల్. పటాస్కర్. వేద వ్యాస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలపై స్నేహ చికెన్ భస్మాసుర హస్తం

- భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం
- జల, వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న జనం
- స్నేహ చికెన్ పరిశ్రమకోసం ప్రభుత్వ భూమి కబ్జా
- శంకర సముద్రం నుంచి యధేచ్ఛగా స్నేహ చికెన్ పరిశ్రమ కోసం జలదోపిడీ
- 16 నెలల క్రితమే ముగిసిన నీటి తరలింపు అగ్రిమెంట్ గడువు
- స్నేహ ఫార్మ్స్ వ్యర్థ పదార్థాలు, వ్యర్థ జలాలతో కలుషితమవుతున్న నీరు
- కలుషితమైన నీరు తాగి పలువురికి క్యాన్సర్, ఇతర రోగాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమను మూసివేయాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 30:**
ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహా చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని,చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ పొలిటికల్ జెఏసి ఫిర్యాదు మేరకు అధికారులు సర్వే నిర్వహించి.. రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహా చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి తేది 28/2/2024 న నోటీసులు జారీ చేశారన్నారు. నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను నిలదీయగా మళ్ళీ సర్వే నిర్వహించిన పెద్దమందడి రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆక్రమణ జరగలేదని తేది 6/1/2025 న రిపోర్టు ఇవ్వటం చూస్తుంటే భారీగా ముడుపులు తీసుకుని పరిశ్రమకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తేటతెల్లమైందన్నారు.




## తాగు, సాగునీటికి ఇబ్బందులున్నా కంపెనీకి నీళ్ళా?

స్నేహా చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉంది. 2018 సెప్టెంబర్ 25న అయిదు సంవత్సరాల కాలపరిమితికి అనుమతి తీసుకోగా 2023 సెప్టెంబర్ 25 నాటికి ఆ అగ్రిమెంట్ గడువు కూడా పూర్తయ్యిందన్నారు. అయితే నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాత తిరిగి అనుమతి పొందే వరకు నీటిని వినియోగించకూడదు. కానీ గడువు ముగిసిన తర్వాత కూడా అధికారుల అండదండలతో స్నేహా కంపెనీ దౌర్జన్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగు, సాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు పాటించకుండా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్తున్నారని మండిపడ్డారు.

## పర్యావణానికి తూట్లు...

గత ప్రజాప్రతినిధుల అండదండలతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోయిందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి అడ్డాకుల మండలం బలీదుపల్లి చెరువులో కలిసి అక్కడి నుండి పెద్దవాగులో కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళున్నాయన్నారు.రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి విషయంలో కుడా వివక్షే

పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే సామాజికవర్గానికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ...పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు... ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, దేవర శివ, రామన్ గౌడ్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌తో ఆ ఇద్దరు డ్యాన్స్








టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది.
తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది. అంతేకాదు ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్ మరోసారి ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబోతున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని సమాచారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

## ఆకట్టుకుంటున్న పరదా ఫస్ట్ లుక్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా'. మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హోంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్‌తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.




## సాయిపల్లవి పారితోషకం పెంచిందా..?

దక్షిణాదిలో సాయిపల్లవికి అగ్ర హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంది. అభిమానగణం కూడా ఎక్కువే. గత ఏడాది 'అమరన్' సినిమాలో సాయిపల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రం మూడొందల కోట్లకుపైగా వసూళ్లను సాధించి ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తన పారితోషికాన్ని భారీగా పెంచిందని తమిళ మీడియాలో వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'తండేల్'తో పాటు బాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. 'అమరన్' చిత్రానికి మూడుకోట్ల పారితోషికం అందుకున్న ఆమె..'తండేల్'కు ఐదు కోట్లు స్వీకరించిందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తల్లో నిజానిజాలు ఎలా ఉన్నా సాయిపల్లవి గురించి బాగా తెలిసిన వారు మాత్రం ఆమెకు రెమ్యునరేషన్ పట్టింపులు అస్సలు ఉండవని చెబుతారు. సినిమాల విషయంలో మంచి కథలు, పాత్రలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పారితోషికం విషయంలో డిమాండ్ చేసిన సందర్భాలు లేవన్నది ఇండస్ట్రీ మాట. 'పడి పడి లేచె మనసు' సినిమా ఫెయిల్యూర్ కావడంతో ఆమె తన పారితోషికాన్ని కూడా వదులుకుందని అంటారు. సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.




## నాన్న పెట్టిన నిబంధనల మేరకే సినిమాలు చేస్తున్నా - అదితి శంకర్

తన తండ్రి ఎస్. శంకర్ పేరు, ఇమేజ్‌ను ఉపయోగించుకుని సినిమా అవకాశాలు అడగడం లేదని హీరోయిన్ అదితి శంకర్ స్పష్టం చేశారు. డాక్టర్ కోర్సు పూర్తి చేసిన అదితి.. సినిమాలపై ఉన్న ఆసక్తితో హీరోయిన్‌గా అరంగేట్రం చేశారు. కార్తీ హీరోగా వచ్చిన 'విరుమన్' సినిమాలో తొలిసారి నటించారు. ఆ తర్వాత 'మావీరన్', 'నేసిప్పాయ' సినిమాల్లో నటించగా ప్రస్తుతం 'వన్స్‌మోర్' అనే చిత్రంలో నటిస్తున్నారు. సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన 'నేసిప్పాయ' చిత్రం పాజిటివ్ టాక్‌తో మంచి సక్సెస్‌ను అందుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగులో 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో విడుదలకాబోతోంది. ఈ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సంచలన కామెంట్స్ చేశారు. "శంకర్ కుమార్తె కావడం గర్వంగానే ఉంది. కానీ, ఆయన పేరు చెప్పి సినిమా అవకాశాలు కోరడం ఇష్టంలేదు. అవకాశం వచ్చిన ప్రతి అడిషన్‌కు వెళ్తున్నాను. సినిమాల్లో సక్సెస్, ఫెయిల్యూర్ మన చేతుల్లో లేదు. వైద్య కోర్సు పూర్తి చేసిన వెంటనే సినిమాల్లోకి వెళతానని డాడీకి చెప్పాను. ఆయన సుధీర్ఘంగా ఆలోచన చేసి నిర్ణీత గడువులోగా సక్సెస్ కాకపోతే తిరిగి వైద్య వృత్తికి అంకితం కావాలని కండిషన్ పెట్టారు. ఆ నిబంధనకు అంగీకరించి ఇపుడు సినిమాల్లో నటిస్తున్నాను. డబ్బుకోసం సినిమాల్లో యాక్ట్ చేయడం లేదు. హిస్టరీ, పురాణకథల్లో నటించాలన్న కోరికవుంది. తెలుగులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌లో హీరోగా చేస్తున్న చిత్రంలో నటిస్తున్నాను. తమిళంలో రజనీకాంత్, నిత్యా మేనన్, సాయి పల్లవి అంటే ఇష్టం. నా తండ్రి దర్శకత్వంలో నటించాలన్న కోరిక ఉంది. ఆయన పిలుపు కోసం ఎదురు చూస్తున్నాను" అని అదితి శంకర్ చెప్పుకొచ్చారు. తాజాగా టాలీవుడ్‌లో జరిగిన 'ప్రేమిస్తావా' ట్రైలర్ లాంచ్ వేడుకలో మాట్లాడుతూ.. 'ప్రేమిస్తావా' సినిమాను తెలుగు రాష్ట్రాల్లో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది నా ఫస్ట్ లవ్ స్టోరీ.. ఇందులో లవ్ ఉంది.. యాక్షన్ ఉంది.. రొమాన్స్ ఉంది. డైరెక్టర్ విష్ణు వర్ధన్ స్టైలిష్ మేకింగ్ ఉంది. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడండి. మా నాన్నగారిపై చూపిస్తున్న ప్రేమను నాపై కూడా చూపించాలని కోరుకుంటున్నానని తెలిపింది.




## జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను - సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని చూస్తుంది. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న సామ్ ఇప్పుడు వరుసగా సినిమాలు కమిట్ అవుతుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది. ఈ చిత్రంలో నటుడు విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత నటి సమంత అనారోగ్య సమస్యలతో సినిమాల్లో సినిమాలకు దూరం అయ్యింది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక బ్రేక్ తీసుకున్న తర్వాత సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. రకరకాల ఫోటోలు, వీడియోలతో పాటు మోటివేషనల్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు సామ్ తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే సమంత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు , మోటివేషనల్ కొటేషన్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. కాగా సమంత రీసెంట్‌గా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. మయోసైటిస్ కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో ప్రతిరోజు అతను తన దగ్గరకు వచ్చిన ఎంతో ధైర్యం చెప్పేవాడని, కొంత సమయం నాతో గడిపి జోక్స్ వేస్తూ తనను నవ్వించేవాడని, చిన్మయి కూడా తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను అని సామ్ చెప్పుకొచ్చింది.



## ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం : రాంగోపాల్ వర్మ



రీసెంట్‌గా సత్య సినిమా చూసినప్పుడు కన్నీళ్లొచ్చాయని, తాను ప్రేక్షకుల నమ్మకాన్ని కోల్పోయానని.. ఇక నుంచి తన స్థాయి ప్రమాణాలతో సినిమాలు చేస్తానని ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ప్రతిజ్ఞ చేశాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో 'సిండికేట్' పేరుతో రామ్‌గోపాల్‌వర్మ కొత్త చిత్రాన్ని కూడా ప్రకటిం చేసి అందరినీ షాక్‌కు గురి చేశాడు. అయితే అమితాబ్ బచ్చన్, వెంకటేశ్, ఫహద్ ఫాసిల్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ విషయంలో వివాదాస్పద ఫిల్మ్ క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ స్టేట్‌మెంట్‌పై స్పష్టత ఇచ్చాడు వర్మ. అవును.. నిజమే నేను సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా. కానీ ప్రొడక్షన్ హౌస్, నటీనటులకు సంబంధించి వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం..అని ట్వీట్ చేశాడు. 'అత్యంత భయంకరమైన జంతువు ఒక్క మనిషి మాత్రమే' అనే పాయింట్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు ప్రకటించి హాట్ టాపిక్‌గా నిలిచాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్నట్టు వార్తలు వస్తుండగా.. త్వరలోనే వర్మ కాంపౌండ్ నుంచి స్పష్టత వచ్చే అవకాశాలున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.

## ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

- ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం
- ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి




**న్యూఢిల్లీ,జనవరి30(వెలుతురు):**
చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జీపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

## గద్దర్ విమర్శిస్తే సహించేది లేదు
### - ఉద్యమకారుల జేఏసీ

**హైదరాబాద్,జనవరి30(వెలుతురు):**
గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహాశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేడ్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

## అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి30(వెలుతురు):**



జీహెచ్‌ఎంసీ బీఆర్‌ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఆకట్టుకునే కథనాల రూపకల్పనపై వర్క్ షాప్

- సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో కలిసి జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో నిర్వహించిన డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్
- వేవ్స్ లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్'లో పాల్గొనాలంటూ విద్యార్థులకు పిలుపు

**హైదరాబాద్ వెలుతురు 30 జనవరి 2025:**







అంతర్జాతీయ దృశ్య శ్రవ్య వినోద సదస్సు (వేవ్స్)లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచడం కోసం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్ తో కలిసి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ విద్యార్థుల కోసం గురువారం వర్క్ షాప్ నిర్వహించింది. 'అన్ లాకింగ్: స్టోరీ టెల్లింగ్ వర్క్ షాప్' పేరుతో నిర్వహించిన ఈ వర్క్ షాప్ సందర్భంగా ప్రముఖ రచయిత - దర్శకురాలు, విజువల్ యానిమేషన్ స్టూడియో డాన్సింగ్ ఆటమ్స్ డైరెక్టర్ శ్రీమతి సరస్వతీ బుయ్యాల మాట్లాడుతూ.. ప్రేక్షకులకు, సంబంధిత రంగంలో నిపుణులను హత్తుకునేలా విద్యార్థులు కథలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తమలోని కథకులను ఆవిష్కరించడం ద్వారానే దేశ సృజనాత్మక భవితను దేదీప్యం చేయగలరని వ్యాఖ్యానించారు. ప్రభావవంతమైన ప్రదర్శనల రూపకల్పన ప్రధానమైన అంశమని ఆమె తెలిపారు. నిధులు, భాగస్వామ్యాలను పొందడానికి ఇది ఉపయోగపడుతుం దన్నారు. మీడియా, వినోద రంగాలకు చెందిన అంతర్జాతీయ సదస్సు వేవ్స్ లో భాగంగా వచ్చే నెలలో నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో పాల్గొనాల్సిందిగా విద్యార్థులను ఆమె కోరారు.

### జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో వర్క్ షాప్

క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ (సీఐసీ)కు భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులైన, నిపుణులైన సృజనకారుల నుంచి విశేష స్పందన లభించింది. 70 వేల మందికి పైగా నమోదు చేసుకోగా, రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఈ పోటీ విభిన్న నేపథ్యాలకు చెందిన వ్యక్తులు, బృందాల దృష్టిని ఆకట్టుకుంది. తద్వారా ప్రభావవంతమైన సృజనాత్మకత, ఆవిష్కరణల కోసం సమగ్ర వ్యవస్థను ఏర్పరుస్తోంది. ప్రణాళికాబద్ధంగా ఎంపిక చేసి నిర్వహిస్తున్న 31 చాలెంజిల్లో.. సంగీతం, ప్రకటనలు, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, చిత్ర నిర్మాణం, కామిక్స్, ఎక్స్ఆర్/వీఆర్, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వంటి విస్తృతశ్రేణి సృజనాత్మక విభాగాలున్నాయి. ప్రస్తుతం ఔత్సాహిక సృజనకారుల నుంచి నిపుణుల వరకు విస్తృత స్థాయిలో కళాకారులు భాగస్వాములవడానికి 25 పోటీల్లో ఇంకా అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను సాధికారులను చేయడంతోపాటు దేశంలోని సుసంపన్నమైన సృజనాత్మక విశిష్టతను చాటడం ఈ కార్యక్రమ లక్ష్యం. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజిలో కళాకారులు భాగస్వాములయ్యారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మంత్రప్రదంగా భావించే 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలను రూపొందించారు. 31 చాలెంజిల్లో 22 పోటీల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యానికి అవకాశం ఉంది. ఇది అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ఠను ఇనుమడింపజేయడం మాత్రమే కాకుండా.. దేశంలో పెద్దసంఖ్యలో ఉన్న సమర్థులైన కళాకారుల ప్రతిభను చాటుతుంది. 35 దేశాల నుంచి కళాకారులు భాగస్వాములవుతున్న ఈ కార్యక్రమం సృజనాత్మక ఉన్నతికి భారత్ ను నిలయంగా నిలపడంతోపాటు అంతర్జాతీయ సహకారాన్నీ పెంపొందిస్తోంది. 'క్రియేట్ ఇన్ ఇండియా' చాలెంజ్ సీజన్ 1 కళాకారులకు ప్రోత్సాహాన్నిస్తూ వారిని సాధికారులను చేస్తోంది. వారి ప్రతిభను చాటడానికి, గుర్తింపును పొందడానికి ఇది విశిష్టమైన వేదికను అందిస్తుంది. దేశ సృజనాత్మక రంగాన్ని బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తుంది.

## విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

- గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం
- 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు

**వాషింగ్టన్,జనవరి30(వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈసందర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు చాలాకాలం అమెరికాలోనే ఉండిపోయారని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సికా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం-1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు. 'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కో దానికి చెందిన 2,000 మందికి పైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సికా ఎం.వాఘన్ పేర్కొన్నారు. ఇక హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. 'రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహ వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా



సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలని ఆమె సూచించారు. అమెరికాలో ఉద్యోగులకు కొదవ లేదని జెస్సికా పేర్కొన్నారు. ఒక్క స్టెమ్ డిగ్రీలు పూర్తి చేసి.. ఆయా రంగల్లో పనిచేయకుండా.. లేదా ఉద్యోగాలకు దూరంగా ఉన్నవారి సంఖ్యే 20 లక్షలు ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు వీరందరి చిట్టా రాబడుతున్నారు.

## అడవిలో 5 కిలోమీటర్లు నడిచిన కలెక్టర్

- అడవులన ఏ విధంగా రక్షించుకోవాలి అనే దానిపై అవగాహన చర్యలు
- పులిగుండాలను ఏకో టూరిజం ప్రాంతం ప్రారంభించేందుకు చర్యలు

**భద్రాచలం,జనవరి30(వెలుతురు):**
అడవులను రక్షించుకోవాలి..నేచురల్ అందాలను ఆస్వాదిస్తూ..సహజమైన ప్రకృతి గాలిని పీల్చుకుంటూ ఆహ్లాదంగా గడపాలని జిల్లా కలెక్టరు అడవిలో తిరిగాడు. అటవీ ప్రాంతంలో సందర్శకులకు ఎలాంటి వసతులు ఉండాలి, అడవులను ఏవిధంగా సంరక్షించుకోవాలి, (ఎకో) ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చేసి ఖమ్మం జిల్లా కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెనుబల్లి మండల పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పులి గుండాల ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవి మార్గం గుండా కాలినడకన గుట్టల పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫారెస్ట్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఆహ్లాదకరంగా ఉన్న అటవీ ని చూసి టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి చూపారు. అడవులను సంరక్షిస్తూ, ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా



చుట్టుపక్కల ఏరియల్ వ్యూ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువుల నుండి జాలువారే నీళ్లతో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆరోగ్యమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సందర్శించి ఆనందంగా గడిపేలా చర్యలు చేపడతామని, చెరువులో సంచరించే పక్షులు, పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తూ త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జనవరి30(ఆర్‌ఎన్‌ఎ):**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్‌రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com